



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**ఉత్తరాంధ్ర**

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 8-7-2025 పేజీలు: 20

# షెడ్ కూలడంలో పూర్తి బాధ్యత దేవస్థానిదే





- దేవస్థానంలో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చరిత్ర క్షమించదు
- ఇంతమంది ఇంజనీర్లుండి కాంట్రాక్టర్ పై నెట్టేస్తే ఎలా..?
- అధికారుల తీరుపై గంటా తీవ్ర ఆగ్రహం

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

సింహాచలం తొలి పావంచ వద్ద నిర్మాణంలో ఉన్న షెడ్ కూలిపోయిన సంఘటనకు సింహాచలం దేవస్థానం పూర్తి బాధ్యత వహించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. షెడ్ కూలిపోయిన ప్రాంతాన్ని సోమవారం సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఈఈ లు, డీఈ లు, ఏఈ లు సహా డిప్యూటేషన్ మీద అనేకమంది ఇంజనీర్లు వచ్చినా.. నిర్మాణంలో ఉన్న షెడ్ కూలిపోవడం క్షమించరాని నేరమని వ్యాఖ్యానించారు. కాంట్రాక్టర్ తో దగ్గరుండి నాణ్యంగా పని చేయించుకోవలసిన ఇంజనీర్లు.. నెపమంతా కేవలం కాంట్రాక్టర్ మీదకు నెట్టేయడం సరి కాదన్నారు. సింహాచలంలో ముఖ్యమైన పండుగలు చందనోత్సవం, గిరి ప్రదక్షిణలను కూడా సరిగా నిర్వహించకపోతే చరిత్ర క్షమించదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంటుందన్నారు. గిరి ప్రదక్షిణ రోజున షెడ్ కూలిపోయి ఉంటే ప్రమాదం ఏ స్థాయిలో ఉండేదోనన్న ఊహే ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. ఇలా తాత్కాలిక షెడ్ లు కాకుండ తొలి పావంచల దగ్గర శాశ్వత షెడ్ నిర్మించే ప్రతిపాదన పరిశీలిస్తామని చెప్పారు. దేవస్థానం అధికారులు భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని ఆకాంక్షించారు. తుపాను వచ్చినా తట్టుకుని నిలబడాల్సిన షెడ్ ఇలా కూలిపోవడం ఘోరమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పి.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మాన కృష్ణ దాస్ జన్మదిన వేడుకలు





- హాజరైన సూర్య దినపత్రిక అధినేత నూకారపు సూర్యప్రకాశ రావు
- ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రముఖులు, రాజకీయ నేతలు హాజరు

**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్ జన్మదిన వేడుకలు సోమవారం నగరంలోని రుషికొండ బాలాజీ బే మౌంట్‌లో ని క్లబ్ హౌస్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సన్నిహితులు, కుటుంబ సభ్యులతో పాటు ఉత్తరాంధ్రకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. సూర్య దినపత్రిక అధినేత నూకారపు సూర్య ప్రకాశ రావు దంపతులు హాజరై ధర్మానకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



- పోలీసులకు 100 ఏసీ హెల్మెట్లు,రెండు డ్రోన్ కెమెరాల అందజేత
- పోర్టు అథారిటీ యాజమాన్యం కృతజ్ఞతలు
- 64 బైక్స్ ఇచ్చిన సౌత్ ఏషియా ఎల్పీజీ కంపెనీకు అభినందనలు
- హోం మంత్రి వంగలపూడి అనిత

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.విశాఖలో ట్రాఫిక్ సిబ్బందికి ఏసీ హెల్మెట్ లు, ద్విచక్రవాహనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంమంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఆమె చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ పోలీసుల విధి నిర్వహణ కత్తిమీద సాములాంటిదని అన్నారు.వారి త్యాగాలకు మనం వెల కట్టలేమని చెప్పారు.మనం ప్రశాంతంగా (తరువాయి 2వ పేజీలో)

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**అధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హెచ్చరిక**



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్ :** వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించినా, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల (తరువాయి 2వ పేజీలో)

## 9న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

2వ పేజీలో



## ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తాం



- టీడీఆర్.. పంచగ్రామాల భూసమస్యకు తొందర్లో పరిష్కారం
- సుపరిపాలన ప్రచారంలో భీమిలి ఎమ్మెల్యే గంటా

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం 98 వ వార్డు కాపుదిబ్బలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు.. తల్లికి వందనం.. ఇళ్లు.. ఇళ్ల స్థలాలు.. వంటి అన్ని సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. పథకాలు అందుకుంటున్న ప్రజలు స్వచ్ఛందంగా ఇళ్లలో నుంచి వచ్చి ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ డ్రెస్సులతో విద్యార్థినులు స్వాగతం పలకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. బీఆర్టీఎస్ రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి తొందర్లోనే టీడీఆర్ లు అందిస్తామని వెల్లడించారు. సేల్ డీడ్లు లేకపోయినా అఫిడవిట్లు ఆధారంగా గతంలో టీడీఆర్ లు ఇచ్చారని.. ఇప్పుడు ఇవ్వడానికి సాంకేతిక సమస్యను కారణంగా చూపిస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ మంత్రి పి. నారాయణ దృష్టికి తీసుకు వెళ్లానని వివరించారు. ప్రభుత్వం నియమించిన ఫైవ్ మెన్ కమిటీ నివేదిక ఇవ్వగానే టీడీఆర్ లు జారీ అవుతాయన్నారు. అలాగే పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారంలో మొదటి దశ కింద 12,149 కట్టడాలను క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. ఖాళీ స్థలాలు, రైతుల భూములు, గ్రామ కంఠం స్థలాల సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పి.వి.నరసింహం, పార్టీ నాయకులు పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## 9న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 9న చైర్‌పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. నారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం 9వ తేదీ బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి సమావేశ మందిరం వేదికగా కొనసాగుతుందని సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ఆ ప్రకటన ద్వారా కోరారు.

## ఎరువుల దుకాణంలో విజిలెన్స్ తనిఖీలు



**చీపురుపల్లి జూలై 7 మేజర్ న్యూస్:** మండలంలోని మెట్టపల్లి ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అధికారులు, మండల వ్యవసాయ అధికారి ఎస్ ఎస్ సూర్యకుమారి ఆధ్వర్యంలో మెట్టపల్లి గ్రామంలో గల శ్రీ శాస్త ఏజెన్సీ ఎరువులు దుకాణం లో తనిఖీ చేయగా స్టాక్ రిజిస్టర్, గోడౌన్ లో గల నిల్వ కు తేడా ఉండడం విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. నిల్వల తేడా వలన రూ.1,49,200 విలువ గల 20 బస్తాల డి ఏ పి, 94 బస్తాల 20-20-0-13 ను సీజ్ చేశారని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ ఎస్ సూర్యకుమారి పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## చర్యలు తప్పవు

పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ముందుగా ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. గతంలో అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై అధికారులను ఆరా తీశారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ పై విశ్లేషించారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది వ్యవహరించే తీరు మెరుగుపడాలని సూచించారు. అందిన ఫిర్యాదును పరిష్కరించే క్రమంలో సంబంధిత అధికారులు ఫిర్యాదుదారుతో ఫోన్లో మాట్లాడాలని, సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని హితవు పలికారు. ఒక్కో శాఖకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై లోతుగా సమీక్షించిన ఆయన పోలీసు శాఖలో అవలంబిస్తున్న ఎండార్స్మెంట్ విధానాన్ని మార్చాలని సూచించారు. సమస్యపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత ఫిర్యాదుదారుకు ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామంలో సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయి అధికారి నిర్లక్ష్యం ప్రదర్శించారని, నగదు కూడా అడిగారని ఫిర్యాదుదారు పేర్కొనగా నిజానిజాలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని సర్వే శాఖ ఏడీని కలెక్టర్ ఆదేశించారు. నిజం నిరూపితమైతే సదరు సర్వేయర్ ను సస్పెండ్ చేయాలన్నారు. అలాగే ప్రజల పట్ల వివిధ విభాగాలకు చెందిన 7 గురు సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు ఫీడ్ బ్యాక్ సర్వేలో తేలిందని వారిందరికీ నోటీసులు ఇవ్వాలని పీజీఆర్ఎస్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 347 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 136, జీవీఎంసీకి చెందినవి 66, పోలీస్ శాఖకు సంబంధించినవి 22 ఉండగా వివిధ అంశాలకు, శాఖలకు చెందినవి మరొక 123 ఫిర్యాదులు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, ఏడీసీ వర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, వర్చ్యువల్ గా ఆయా మండల తహశిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పీ-4లో భాగంగా 10 వేల మంది మార్గదర్శులను గుర్తించాలి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకొచ్చిన పీ-4 విధానానికి అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పని చేయాలని, జిల్లాలో ఇప్పటికే గుర్తించిన బంగారు కుటుంబాల అవసరాలను తెలుసుకోవాలని, వారిని దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చే మార్గదర్శులను వారం రోజుల్లో గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు పీ-4 సర్వేలో అనుసరించాల్సిన విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ప్రతి సచివాలయం పరిధిలో రోజుకు 50 బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించాలని, జిల్లా మొత్తంలో రోజుకు 1,300 మందికి సంబంధించిన వివరాలపై సర్వే పూర్తి చేయాలని చెప్పారు. పారిశ్రామిక, సేవా, ఇతర రంగాల్లో ఆర్థికంగా సమర్థత కలిగిన 10 వేల మంది మార్గదర్శులుగా గుర్తించాలని సూచించారు. ఒక్కో మార్గదర్శి కనీసం పది కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని, సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. ఏపీఐఐసీ, పారిశ్రామిక సంస్థలు, పర్యాటక ప్రాజెక్టుల నిర్వాహకులు, వివిధ వ్యాపార కంపెనీలు, అసోసియేషన్లు పీ-4లో ఉత్సాహంగా భాగస్వామ్యం కావాల్సి ఉందని, దీనికి సంబంధిత అధికారులు బాధ్యత తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అలాగే అధికారులు కూడా కనీసం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని హితవు పలికారు. తగిన ప్రోఫార్మా రూపొందించి అధికారులందరికీ సర్క్యులేట్ చేయాలని సీపీఓను ఆదేశించారు.

## నా పుట్టినరోజుకు బొకేలు, పూలదండలు తీసుకొని రావద్దు: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జులై 7 (మేజర్ న్యూస్):** నేడు జరగబోయే నా జన్మదిన వేడుకలు సందర్భంగా నన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేయ డానికి వచ్చే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, ప్రజలు ఎవరు కూడా బొకేలు, పూలదండలు తీసుకురావద్దని తెలియజేస్తున్నాననీ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. వాటికి బదులు పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని కోరుకుంటున్నా నన్నారు. నాకు మీరు నిండు మనసుతో చెప్పే శుభాకాంక్షలు, మీ మంచి మనసుతో ఇచ్చే ఆశీస్సులు చాలని తెలియజేస్తున్నాను. పెన్నులు పుస్తకాలు ఇస్తే పేద విద్యార్థులకు ఉపయోగపడతాయని, ఈ విధంగానైనా పేద విద్యార్థులకు ఆదుకోవచ్చని తెలియజేస్తున్నానన్నారు.


## పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం




(మొదటి పేజీ తరువాయి)

ఉంటున్నామంటే దానికి కారణం పోలీసులేనని పేర్కొన్నారు.వారి కోసం మనమేం చేసిన తక్కువేనని వెల్లడించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని పోలీస్ శాఖలో మార్పులు తీసుకువస్తున్నామని తెలిపారు.పోలీసు సిబ్బందికి సౌకర్యాలు కల్పిస్తే,వారు మరింత సమర్థవంతంగా పనిచేస్తారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీస్ సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని తెలియజేసారు.విశాఖ సీపీ డాక్టర్ శంఖ బ్రతబాగ్చి ఆధ్వర్యంలో యోగాంధ్రా కార్యక్రమాన్ని పోలీసులు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు.గత ప్రభుత్వం పోలీస్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు.ప్రస్తుతం విశాఖ పోలీస్ లకు 100 ఏసీ హెల్మెట్లు, రెండు డ్రోన్ కెమెరాల అందించడం జరిగిందన్నారు. ఈ విషయంలో విశాఖ పోర్టు అథారిటీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.అలాగే 100 ఏసీ హెల్మెట్లను అందజేసిన సౌత్ ఏషియా ఎల్పీజీ కంపెని సేవలను కూడా కొనియాడారు. ఈ 64 ద్విచక్ర వాహనాలను విశాఖ పోలీస్ లకు రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీసుశాఖకు చేయూతనందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.పోలీస్ సంక్షేమంలో విశాఖ సీపీ శంఖ బ్రాత బాగ్చి ముందు ఉంటున్నారని అభినందించారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎండలో పనిచేస్తారని, ఎండలో పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ఉపశమనం కలిగించే విధంగా ఏసీ హెల్మెట్లు అందజేశామని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బందికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 60000 లీటర్ల మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ కూల్చివేత



**లక్కవరపుకోట, జూలై 7, మేజర్‌న్యూస్ :** మండలంలోని గోల్డం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రక్షిత మంచినీటి పథకంలో భాగంగా 1982వ సంవత్సరంలో నిర్మించిన 60000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ ను సోమవారం అధికారులు కూల్చివేశారు ఈ రక్షిత మంచినీటి పథకం ద్వారా గ్రామం లో ప్రజలకు దాదాపుగా 44 సంవత్సరాలు సేవలందించిన ఈ ట్యాంకు శిథిలావస్థకు చేరి పడిపోయే స్థితికి రావడంతో ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా ఏ ఈ రొంగలి సన్యాసి రావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్ తూర్పటి సంతోషమ్మ ఇతర గ్రామ పెద్దలు సమక్షంలో చుట్టుపక్కల ఇళ్లకు మనుషులకు ఎటువంటి ప్రమాదం సంభవించకుండా తగిన చర్యలు తీసుకొని విజయవంతంగా కూల్చివేశారు దీని స్థానంలో కొత్త ట్యాంకును నిర్మించి గ్రామస్థులకు మంచినీటిని సరఫరా చేస్తామని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ద్వారా ప్రజలకు మంచినీరు అందించే ఏర్పాటు చేశామని త్వరలోనే కొత్త ట్యాంకు నిర్మిస్తామని ఏఈ సన్యాసిరావు తెలిపారు




అక్రమ మద్యం తయారీ సూత్రధారులను

# అరెస్ట్ చేయాలి!



**పరవాడ, జూలై 7, మేజర్‌న్యూస్:** గ్రామం లో ఇటీవల జరిగిన అక్రమ మద్యం తయారీ విషయంలో అసలు సూత్రధారులను ఎక్సైంజ్ అధికారులు తప్పించారని వారిపై కేసు నమోదు చేసి వారి ఆస్తులు స్వాధీనం చేసుకోవాలని అంటూ పరవాడకు చెందిన టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో అందించారు. గత ఆరు సంవత్సరాలుగా పరవాడలో నకిలీ మద్యం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అసలు సూత్రధారులను వదిలేసి కేవలం మద్యం అక్రమ మద్యం తయారు చేస్తున్నారు అనే ఆరోపణలతో ఇద్దరిని అరెస్ట్ చేయడం ఎక్సైంజ్ అధికారుల చేతకానితనానికి నిదర్శనంగా మారిందని, అక్రమ మద్యం తయారు చేయించి కోట్లు గడించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కేసును సిఐడి కి అప్పగించాలని వీరుతోపాటు మరికొందరు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్రి చంద్రశేఖర్,గ్రామ తెలుగు యువత అధ్యక్షులు గండి మహేష్,బండారు చిన్నం నాయుడు,గొరుపూటి వెంకటరావు,పయిల నరేష్, కొమ్మనపల్లి శ్రీను, పయిల వెంకటరమణ,రాజులునాయుడు పాల్గొన్నారు.

పార్టీకోసం అహర్నిశలు శ్రమించిన టిడిపి నాయకుని

# “పాడె” మోసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు





**నర్సీపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన నేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అచ్చిరాజు (అబ్బారావు) ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సోమవారం ఆయన అంత్యక్రియల కార్యక్రమంలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి కౌన్సిలర్ పద్మావతి , కుమారులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ , కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు కుటుంబ సమేతంగా అంత్యక్రియల్లో పాల్గొని అబ్బారావు పార్థివ దేహానికి స్పీకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఆయన సేవలను గౌరవించారు. దివంగత అబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని స్మశానం వరకు “పాడె”ను మోసి ఆయన పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అబ్బారావు వివిధ పదవులు చేపట్టి నిస్వార్థ సేవ చేశారని , పార్టీ సీనియర్ నేతగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, నాతవరం మండల టీడీపీ అధ్యక్షుడిగా పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. పార్టీ ఆవిర్భావం నుండి నిరంతరం శ్రమించి, పట్టుదల, మృదుస్వభావం, నిబద్ధతతో ఆదర్శంగా నిలిచిన అబ్బారావు పార్టీలో మరచిపోలేని నేతగా మిగిలిపోతారని చెప్పారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని , వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 7, మేజర్‌న్యూస్:** పార్టీలో చురుకుగా ఉంటూ అందరితో కలిసి మెలిసి ఉంటూ అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాయకుల కుటుంబాలను మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొనసాల రామకృష్ణ సోమవారం పరామర్శించారు ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఇటువంటి అవసరమైన తనను నేరుగా కలవాలని వారికి సూచించారు. ముందుగా జనసేన పార్టీ కార్యాలయంలో పలువురి వద్ద నుండి విజ్ఞాపనలు స్వీకరించి , అనంతరం ఈమధ్య కాలంలో లంకెలపాలెం జంక్షన్ వద్ద జరిగిన ఘోర ప్రమాదంలో మరణించిన అనకాపల్లి వాసులు స్వర్గీయ కొణతాల అచ్చయ్య నాయుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే ప్రమాదంలో మరణించిన రేభాక జనసేన పార్టీ నాయకులు స్వర్గీయ పచ్చి కూర గాంధీ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అలాగే అనకాపల్లి నిదానం దొడ్డి ప్రాంతానికి చెందిన సరస్వతి మెడికల్స్ వారి కుమారుడు స్వర్గీయ పెతకం శెట్టి మధు అతి చిన్న వయసులోనే హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు.ఈయన ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొణతాల వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దేవవరంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటన



**నక్కపల్లి, జూలై 7, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలోని దేవవరం గ్రామంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామస్తులు అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి అనిత, ఉపాది హామీ పథకం మరియు ఐసీడీయస్ నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఐదుగురు గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అనిత, ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలతో ముఖాముఖీ సమావేశంలో సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ దేవవరం ప్రజలు అపూర్వంగా స్వాగతం పలికారని, రాజకీయాలకు అతీతంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. దేవర సత్యనారాయణ నిజాయితీతో పనిచేస్తున్నందుకే ఆయన్ను పాయకరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించామని తెలిపారు. దేవవరం గ్రామంలోని అన్ని రోడ్లూ టీడీపీ పాలనలోనే నిర్మించబడ్డాయని, గత ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని గుర్తు చేశారు. జల జీవన్ మిషన్ ద్వారా త్వరలోనే ఇంటింటికీ తాగునీటి కులాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. నక్కపల్లిలో మహర్దశ మొదలైందని, పాయకరావుపేట నియోజకవర్గంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. గత పాలనలో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, హామీలన్నింటినీ అమలుచేస్తున్నామని పేర్కొన్నారు.

# గంజాయి నిర్మూలన, ఇతర చట్టాలపై పోలీసుల అవగాహన సదస్సు

- సదస్సుకు భారీ సంఖ్యలో హాజరైన గ్రామస్తులు



**నర్సీపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యరకన్నపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, రూరల్ ఎస్సై పీ రాజారావు ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతేకాక గంజాయి వ్యాపార నిరోధంపై పలు సూచనలు చేశారు. గంజాయి వ్యాపారం వలన కలిగే సమస్యలు , గంజాయి వినియోగం వల్ల వ్యక్తిగత జీవితంలోనూ, కుటుంబం లోనూ ఎదురయ్యే ప్రతికూల ప్రభావాలు, పట్టుబడ్డవారు ఎదుర్కొనే శిక్షలు, గంజాయి సంబంధిత ఎన్ డి పి ఎస్ చట్టంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంతేకాక సైబర్ మోసాలపై జాగ్రత్తలు, మహిళలపై జరిగే నేరాలు- నివారించే మార్గాలు, బాలలపై అఘాయిత్యాలు ( పోక్సో చట్టం ) తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలను గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి పూర్తిగా విముక్తి చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున గ్రామస్తులు హాజరయ్యారు.

## సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సాఫ్ట్‌వేర్‌లో ఇబ్బందులు



పూసపాటిరేగ, జూలై 7, మేజర్ న్యూస్: పూసపాటిరేగ సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం లో పోస్టల్ సాఫ్ట్వేర్ వెర్షన్ రావడంతో సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో ఉన్న పోస్ట్మాన్లు ల్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో వినియోగదారులకు, ఖాతాదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందు రోజు ఆదివారం కావడంతో పోస్టల్ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో సోమవారం సబ్ పోస్ట్ ఆఫీస్ లో వినియోగదారులు కరెంటు చార్జీలను చెల్లించేందుకు, అదే విధంగా పోస్టల్ కార్యాలయంలో పార్టీలు ఎస్బీలు చెల్లించేందుకు అధిక మంది ఖాతాదారులు పోస్టల్ కార్యాలయంలోకి వెళ్లడంతో కార్యాలయంలో సేవలు అందించే అధికార సిబ్బంది మరో రెండు రోజులు పాటు చార్జీలు గాని ఇటువంటి సేవలు అందించలేమని, సాఫ్ట్వేర్ మార్పు కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందంటూ సిబ్బంది చెప్పడంతో ఖాతాదారులు, అధిక సంఖ్యలో వచ్చే వినియోగదారులు తీవ్ర నిరాశతోనే దుని తిరగాల్సి వచ్చింది. దీనితో పోస్టల్ కార్యాలయంకు అధిక సంఖ్యలో విద్యుత్ బిల్లులు చెల్లించేవారు. ఫలితంగా పోస్టల్ కు కొంతమేర బిల్లుల రూపంలో ఆదాయం సమకూరేది. రెండు రోజులపాటు ఇదే పరిస్థితి అని అధికార సిబ్బంది చెప్పడంతో మీ సేవలకు వెళ్లి వినియోగదారులు బిల్లులు చెల్లించుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. పోస్టల్ నుంచి ప్రతినెల ఆర్డీలు ఎస్బీలు చెల్లించేవారు కూడా సాఫ్ట్వేర్ పేరుతో మరో రెండు రోజుల్లో ఆలస్యంగా కడతామంటూ పోస్టల్ కార్యాలయ సిబ్బంది చెప్పడంతో ఖాతాదారులు కొత్త మేర నిరాశ వ్యక్తం చేస్తున్నారు ఇలా ఆలస్యంగా తమ నుంచి ఎస్ బి, ఆర్ డి లు కట్టించుకోవడం వలన తమకు కొంతమేర పైన పడుతుందంటూ వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోస్టల్ కార్యాలయాల్లో సేవా కార్యక్రమాలకు విఘాతం కలగకుండా వినియోగదారులకు సకాలంలో నాణ్యమైన సేవలను అందించాలని పలువురు వినియోగదారులు, ఖాతాదారులు కోరుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



రామభద్రపురం, జూలై 7, మేజర్ న్యూస్: మండలంలో భూసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మండల రెవెన్యూ అధికారి అజు రఫీ జాన్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా గ్రామాల్లో సర్వే సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని గుర్తించి ప్రాధాన్యత పరంగా పరిష్కరిస్తావ ఎని తెలిపారు. ముఖ్యంగా గ్రీవెన్స్లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ప్రతి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ



బొబ్బిలి, జూలై 7: మేజర్ న్యూస్: మండలంలోని ప్రతి రైతుకు ఎరువులు అందించడానికి సిద్ధంగా ఉన్నామని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను అందిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రతి రైతు భరోసా కేంద్రాల లో 10 టన్నులు యూరియా,10 టన్నులు డిఏపి పంపిణీ కి సిద్ధం గా ఉన్నాయని తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద కు వెళ్ళి ఎరువులు తీసుకోవాలని చెప్పారు.




## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనండి



రామభద్రపురం, జూలై 7, మేజర్ న్యూస్: 4 లేబర్ కోడ్లు రద్దు తో పాటు మోటార్ వాహన చట్టం 2021, భారత న్యాయ సంహిత చట్టం 106(1%డ%2) లను రద్దు చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, వాహన రిజిస్ట్రేషన్ ,రెన్యువల్ ,లైసెన్స్ వంటి సేవలన్నీ ఆర్టీవో అధికారులు నిర్వహించాలని, అచ్యుతాపురంలో ఏర్పాటు చేసిన వేదాంత ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ ను రద్దు చేయాలని, పెంచిన త్రైమాసిక ఫీజులు, పెనాల్టీలు టోల్ గ్రీన్ టాక్సు ను ఉపసంహరించుకోవాలని, 10 కోట్ల మంది రవాణా రంగ కార్మికులకు కేరళ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రవాణా రంగ కార్మికులు డ్రైవర్లు, యజమానులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కాకి సురేష్ పిలుపునిచ్చారు. సమ్మె ప్రచారంలో భాగంగా రాంభద్రపురం లో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సమావేశం నిర్వహించి గోడ పత్రికను ఆవిష్కరించారు. తదితరచోట్ల ఆటో డ్రైవర్లను సమ్మెలో పాల్గొనాలని కోరుతూ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకి. సురేష్, మండల నాయకులు బలస .శ్రీను రాంభద్రపురం ఆటో యూనియన్ లీడర్ రామ్మూర్తి . రామకృష్ణ ,బారికి గంగరాజు, శ్రీను ,సవరాల. అప్పారావు, గాడి. దుర్గారావు పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థినులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



బాడంగి, జూలై 7, మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వికే యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ మరియు క్రేజీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా అనాథ విద్యార్థినులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేపట్టారు. తల్లిదండ్రులను కోల్పోయిన 70 మంది బాలికలకు సుమారు 5 లక్షల రూపాయల విలువైన సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పి. రామారావు, ఎంపీటీసీ డి. శ్రీనివాసరావు, సర్పంచ్ కె. రమేష్, ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ, వికే ట్రస్ట్ ప్రతినిధి సానా సత్యకుమార్ పాల్గొని లబ్ధిదారులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి మాట్లాడుతూ, బాలికా విద్యను ప్రోత్సహించడంలో భాగంగా తమ సంస్థలు అనాథ విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మొత్తం 150 సైకిళ్లలో 70 బాడంగిలో, మిగిలిన 40 పార్వతీపురం మన్యం జిల్లా మరియు మరో 40 టెక్కలిలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.గతంలో ఇదే పాఠశాల ద్వారా 500 మంది విద్యార్థులకు రూ.30 లక్షల విలువైన సైకిళ్లు , 50 మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించామని, ఈ విద్యాసంవత్సరం కూడా 100 మంది మెరిట్ విద్యార్థినులకు నెలకు రూ.1000 చొప్పున బ్యాంకు ఖాతాల్లో స్కాలర్షిప్ మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఎంఈఓ రాజేశ్వరి, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్పోర్ట్స్ అండ్ గైడ్స్, పలు పాఠశాలల నుంచి వచ్చిన లబ్ధిదారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ఉదాహరణాత్మక సేవా కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శకంగా నిలిచిందని గ్రామస్థులు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్: ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, జూలై 7, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. బొబ్బిలి పట్టణం కౌన్సిలర్లు, మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు తమ పరిధిలో ఉన్న సమస్యలను మరియు కొందరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే నాలుగు మండలాల ఏపిఓ లు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గంలో నాలుగు మండలాలలో రైతులకు సుమారు 4,500 మామిడి, జీడి మొక్కలను అందించేందుకు ప్రతిపాదన పెట్టినట్లు తెలిపారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి: డీఎస్పీ భావ్యారెడ్డి





బొబ్బిలి, జూలై 7, మేజర్ న్యూస్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి అభ్యుదయ ఉన్నత పాఠశాల లో సోమవారం సంకల్ప ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ భావ్యా రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో, భారతీయ న్యాయ సేవ ఫౌండేషన్ నిర్వహిస్తున్న డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ అవేర్నెస్ ప్రోగ్రాం ఆ సంస్థ బొబ్బిలి సెక్రటరీ , అభ్యుదయ స్కూల్స్ ప్రిన్సిపాల్, అభ్యుదయ సేవా సంస్థ ప్రెసిడెంట్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ విమెన్ సెల్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ చింత శారద ఆధ్వర్యంలో అభ్యుదయ స్కూల్లో నిర్వహించారు. మొత్తం పదార్థాలు అవేర్నెస్ పై వీడియో ద్వారా విద్యార్థులు కు అవగాహన కలిగించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ చింతా శారద సంకల్ప ప్రతిజ్ఞ విద్యార్థులు చేత చేయించారు. ఈ కార్యక్రమంలో టాస్కోర్స్ సిఐ శ్రీమతి బంగారు పాప, శ్రీ నంబియార్ వేణుగోపాల్ రావు, అభ్యుదయ విద్యాసంస్థల కరెస్పాండెంట్ మద్రాపు కుర్మి నాయుడు(నాని) పాల్గొన్నారు.

## పీ4 విధానాలపై వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష



బొబ్బిలి, జూలై 7, మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ పి 4 బంగారు కుటుంబాల దత్తత పై వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి. రవికుమార్ ,మండలం విద్యాశాఖాధికారులు, సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం 8 వ తేదీ మంగళవారం 9 గంటల నుంచి సాయింత్రం 4 గంటల వరకు పంచాయతీ పురోగతి సూచిక (పిఎం 1) పై ఒకరోజు శిక్షణ కార్యక్రమము మండల ప్రజా పరిషత్ కార్యాలయము బొబ్బిలి నందు జరుగును. శిక్షణ కార్యక్రమాలకు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఏఎన్ఎం లకు జరుగుతుందని ఎంపీడీవో పి. రవికుమార్ తెలిపారు.




## సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**- పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, జూలై 7, మేజర్‌న్యూస్:** ప్రజలకు సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం శ్రీనివాసాచార్యులపేట గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. ముందుగా పాడి రైతులకు పశు దాణాను పంపిణీ చేసారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 1.03 కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పరిపాలన పనితీరు పట్ల మహిళలను ప్రశ్నించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలు సక్రమంగా అందుతున్నది లేనిది లబ్ధిదారులను అడగగా సక్రమంగా అందుతున్నాయని తెలుపడంతో ఎమ్మెల్యే రవికుమార్ సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రెండు వేల రూపాయలు పెన్షన్ ను మూడు వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికలలో హామీ ఇచ్చి తీరా గెలిచి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామిని తుంగలో తొక్కి ఏడాదికి 250 రూపాయల చొప్పున పెంచుకుంటూ పోతూ ప్రజలను మోసం చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన పెన్షన్ పెంపును 3000 రూపాయల నుండి ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఏరియర్స్ తో సహా చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒక వైపు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మరో వైపు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళు వంటివని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు తమ్మినేని సుజాత, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూక రాజు, ఎంపీటీసీ బొడ్డేపల్లి సుగుణ, అక్కులపేట సర్పంచ్ బొడ్డేపల్లి వసుమతి, దూసి నీటి సంఘం అధ్యక్షులు హనుమంతు బాలకృష్ణ, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ రోణంకి వెంకట రావు, పంచాయతీ కార్యదర్శి బగాది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగినఅందరికీ సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, జూలై 7, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. నరసన్నపేట పట్టణంలో కళాసి కాలనీ,వీరన్ననాయుడు కాలనీ ,లెప్పర్స్ కాలనీ ప్రాంతాలలో ప్రజలను ఎమ్మెల్యే కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో కూడా ఒక సంక్షేమ పథకం తప్పనిసరిగా అమలు జరిగే విధంగా పాలన కొనసాగుతుందని వివరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, సర్పంచ్లు ,ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలి

**: కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జూలై 7, మేజర్‌న్యూస్:** అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పై అందరు దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, డ్వామా, మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యాశాఖ, డిసిహెచ్ ఎస్, ఎపిఈపీడిసియల్, గృహ నిర్మాణ శాఖ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, వ్యవసాయం, దేవదాయ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్డబ్ల్యుఎస్, తదితర శాఖల సమస్యల పై 60 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### చెరువు కాదు ఇది

## ఆర్ అండ్ బి ప్రధాన రహదారే

**- ఆర్ అండ్ బి అధికార్ల నిదర్శనానికి నిదర్శన**





**కొత్తూరు, జులై 7, మేజర్‌న్యూస్:** ఆర్ అండ్ బి రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. ఇది మాత్రం చెరువు కాదు. కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన పాలకొండ -హడ్డుబంగి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి, స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదురుగా ఏర్పడిన భారీ గండి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గండి లోనికి నీరు చేరి చెరువును తలపిస్తోంది. ప్రజలు రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్న ప్రజా ప్రతినిధులు, ఆర్ అండ్ బి అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి.గోతుల్లో నీరు చేరిపోవడం ద్విచక్ర వాహనదారులు గోతులు అని తెలియక నీటిలో పడిపోతున్నారు.ఆర్ అండ్ బి అధికార్లు కనీసం తాత్కాలిక మరమ్మత్తులు కూడ చేపట్టడం లేదు. చస్తేనే మరమ్మత్తులు చేపడ తారా అని ప్రశ్నిస్తున్నారు.ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా కూటమి ప్రభుత్వంలో పట్టించుకొనే వారు లేరన్న విమర్శలు ఉన్నాయి. మండల ప్రధాన కేంద్రం లో గల గోతులను తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

# జూలై, 10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

- విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరు కావాలి
- ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటాలి
- శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీకి అవార్డు
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



శ్రీకాకుళం,జూలై,7, మేజర్ న్యూస్: ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలు మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి విద్యార్థులు, తల్లిదండ్రులు సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. యాజమాన్యాలకు తెలియజేసినట్లు వివరించారు. సమావేశంలో విద్యార్థులకు గత యేడాది ఏమి చేశాము ఈ విద్యా సంవత్సరంలో ఏమి చేయబోతున్నాము అనే అంశాలపై విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రణాళిక పై చర్చిస్తారన్నారు. విద్యార్థులకు విద్యకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా సమావేశంలో తెలియజేసుకోవచ్చన్నారు. సమస్యలు ఉన్నట్లయితే సమస్యలు పై దృష్టి సారించాలని టీచర్లకు తెలియజేయాలన్నారు. గ్రీన్ పాస్పోర్ట్ మొక్కలు నాటు కార్యక్రమం ప్రారంభమైనదన్నారు. ఏక్ పేర్ మాగీనామ్ కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ నుండి మొక్కలు సరఫరా చేస్తారన్నారు. ప్రతీ విద్యార్థి పాఠశాల లేదా కళాశాల ఆవరణలో లేదా గృహాల వద్ద మొక్కలు నాటాలని, మొక్క నాటడంతో పాటు ఆరు నెలల పాటు మొక్క సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఇప్పటికే సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అదే రోజు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పేరెంట్స్, టీచర్స్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు అందరూ వస్తే ఒక పండగ వాతావరణంలో కలసి భోజనం చేద్దామన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఘనంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలని ఆయన కోరారు. శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్ అండ్ బి బంగ్లా వద్ద రెడ్ క్రాస్ సొసైటీ చాప్టర్ ఉందని, పి. జగన్మోహనరావు ఆధ్వర్యంలో యూనిట్ ఉందన్నారు. మన జిల్లాకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రక్త దానం కు ఎప్పుడైనా పిలుపునిస్తే అవకాశం ఉన్న వారు రక్తం దానం చేయాలని కోరారు. రక్త దానం చేయుటకు తలసేమియా పేషెంట్స్ రెడ్ క్రాస్ సొసైటీ కైనా లేదా రిమ్స్ కైనా వెళ్ల వచ్చన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొంటూ అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే ప్రజలయొక్క మన్ననలు పొందిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్ మత్స్యకారుల గ్రామం తోటవీధిలో సుపరి పాలన ముందడుగు కార్యక్రమం గంటా నూకరాజు ఆధ్వర్యంలో ప్రారంభమయింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఈ ఏడాది కాలంలో కూటమి సర్కార్ సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి గంటా నూకరాజు వివరించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన మొదటిరోజే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు 3,000 నుండి 4,000 రూపాయలకు పెంచారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిఎస్సీ అమలు చేస్తామని చెప్పి 16,000 పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని అన్నారు. ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి వందకు వంద శాతం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 10,000 రూపాయలు నుండి 20,000 చేస్తామని చెప్పి అమలు చేశారని అన్నారు. సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి అమలు చేశారని అన్నారు. వచ్చేనెల ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడానికి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. పేదలను, రైతులకు గుండెలమీద కుంపటిలా తయారైన ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా చేసుకొని పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని, మీ ప్రేమ అభిమానాలు మాపై మా ప్రభుత్వంపై ఇలానే ఉండాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, వియ్యపు పోతురాజు, బొడ్డు రమేష్, కర్రి శివ, కందుల సుందర్ రావు, కర్రి అప్పారావు, కర్రి రాము వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు



**ఆరిలోవ, జూలై 7, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పర్యవేక్షణలో 12 వ వార్డులో గల నెహ్రూ నగర్, దుర్గా నగర్ కనకదుర్గా నగర్ ఏరియాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ కరపత్రాలు ప్రతి ఒక్కరికి అందించి, ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వం పాలన గురించి ప్రజాభిప్రాయం తెలుసుకొని,అర్హులై ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వాళ్ల పేర్లను మై టిడిపి యాప్ నందు నమోదు చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేట్టు చేస్తామని వెలగపూడి రామకృష్ణ బాబు తెలియపరచడంతో విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి యూనిట్ ఇంచార్జి ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి తెలియజేసి వారి వివరాలను మై టిడిపి యాప్ నందు నమోదు చేసి ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 26 వ బూత్ ఇన్చార్జులు గోపల్లి రామకృష్ణ,ఇల్లా లక్ష్మి, 27వ బూత్ రాగుల తిమోతి, రాగుల షారోని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ జగన్నాథుని తిరుగు రథయాత్ర





**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** వన్ టౌన్ మెయిన్ రోడ్డు లోని శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాలు ముగియడంతో సోమవారం సాయంత్రం టర్నర్ సత్రం నుండి టౌన్ కొత్త రోడ్ వరకు జగన్నాథ స్వామి వారి తిరుగు రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది.శ్రీ జగన్నాథుడు బలభద్రుడు,సుభద్రా దేవిలను సోమవారం ఉదయం టర్నర్ సత్రం బయట ఉన్న రథంపై వెంచేయించారు. ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ జగన్నాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ శ్రీ జగన్నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్ సుజాత,సహాయ కమీషనర్ అన్నపూర్ణ, సీఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకట రమణ, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి రాజగోపాల్ రెడ్డి,ప్రధాన అర్చకులు పి జగన్నాథచార్యులు,రంగనాథ చార్యులు వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. టర్నర్ సత్రం నుండి పూర్ణా మార్కెట్ మీదుగా జగన్నాథుని తిరుగు రథయాత్ర గోవింద నామ స్మరణాల మధ్య సాగింది జగన్నాథుని రథాన్ని ఎంబర్ మన్నార్, కోదండ రామస్వామి ఆలయాల్లో ఉన్న శ్రీ జగన్నాథుని రథాలు అనుసరించాయి. గత 10రోజులుగా టర్నర్ సత్రం కళ్యాణమండపంలో జరిగిన దశావతారాల ప్రదర్శన ఘనంగా ముగిసింది.ఏడాది శ్రీ జగన్నాథుని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

# ఆరిలోవలో దివ్యాంగుల భారీ ర్యాలీ



**ఆరిలోవ, జూలై 7, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు తోటగరువు మీదుగా బాలాజీ నగర్ జంక్షన్ వరకు ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాల తోపాటు మరిన్ని పదవులు అధిరోహించాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తోట గరువు ఎర్ని దుర్గ మాంబ ఆలయం వెనుక సమావేశ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు పాల్గొన్నారు . అనంతరం అతిధుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ అధ్యక్షులు అక్కిరెడ్డి అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు ఒమ్మి రామరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశాఖ జిల్లా ఇంచార్జ్ పేరెల్లి ఎలీషా మాదిగా, రాష్ట్ర జాతీయ అధ్యక్షులు మారేడుపూడి రమేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు మల్లీశ్వరి, కొత్త పైడిశెట్టి, గురుమూర్తి, గంగరాజు, జోన్- 2 అధ్యక్షులు అప్పలరాజు, శ్రీనివాస్ సాహు, రఘునాథ్ పండా, బాలు, స్వర్ణ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని 38వ వార్డ్ కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహచారి అన్నారు. వార్డులో సోమవారం జరిగిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పంజా జంక్షన్ నుంచి ఇంటింటా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను టిడిపి శ్రేణులతో కలిసి వెళ్లి ప్రచారం చేశారు.. అలాగే రానున్న కాలంలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. దారి పొడుగునా ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ 38వ వార్డు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికారత కమిటీ బిసి టిడిపి కన్వీనర్ గోడి నరసింహచారి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమము రెండు కల్లుగా కూటమి ప్రభుత్వం ప్రజా రంజిక పాలనను అందిస్తుందన్నారు. గతంలో 3000 రూపాయలు ఉన్న పెన్షన్స్ 4000 రూపాయలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అలాగే తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లుల బ్యాంకు అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 9న జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి

## - సిఐటియు, అఖిలపక్ష కార్మిక సంఘాలు




**ఆరిలోవ, జులై 7, మేజర్‌న్యూస్:** ఆరిలోవ ప్రాంతం పాత డైరీ ఫారం జంక్షన్లో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జూలై 9 అఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని ప్రచారం చేస్తూ,ఆటో జాతను జోన్ కార్యదర్శి పి.వెంకటరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు ఉరితాడుగా మారిన మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కొనసాగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జూలై 9 న సిఐటియు, అఖిలపక్ష కార్మిక సంఘాలు ఈ సమ్మెను నిర్వహిస్తున్నాయని పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నం కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు మద్దిలపాలెం జోన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ" 26 వేలు అమలు చేయాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు జూలై 9 సమ్మెలో పాల్గొంటున్నారని, విశాఖ నగరంలోని కార్మిక వర్గం, ప్రజలు ఈ సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.తులసీరామ్, సిఐటియు నాయకులు డి.నాగరాజు, పెన్షనర్స్ యూనియన్ నాయకులు వి. భూలోకరావు కార్మికులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా పక్షోత్సవాలు ప్రారంభం

- హెచ్‌పీసీఎల్, జీవీఎంసీ సంయుక్త నిర్వహణ
- ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్




**విశాఖపట్నం, జూలై, 7 మేజర్‌న్యూస్ :** విశాఖ నగర ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన హెచ్ పి సి ఎల్ విశాఖ రిఫైనరీ , జీవీఎంసీ తో కలసి సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడ ( స్వచ్ఛత పక్షోత్సవాలు) కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ ప్రధాన కార్యాలయం వద్ద హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ( వి ఆర్) రమేష్ కృష్ణన్, సీజీఎం -హెచ్ ఆర్ గంటా కిరణ్ కుమార్ లతో కలసి స్వచ్ఛ రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ధ్యేయంగా, స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర గమ్యంగా, స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ సామాజిక బాధ్యతతో విశాఖ నగర పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ,పర్యావరణ పరిరక్షణ, నగర అభివృద్ధికి దిశగా ప్రజల అవగాహన కొరకు జీవీఎంసీతో కలిసి చేపట్టిన జులై 1 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. జీవీఎంసీ నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా నిత్యం ప్రజలకు అవగాహన , చైతన్య కార్యక్రమాలు చేపడుతూనే ఉందన్నారు. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ అధికారులను అభినందిస్తూ అదే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ తో మల్కాపురం ప్రాంతాన్ని దత్తత తీసుకొని ఆ ప్రాంతంలో పార్కులు ,రోడ్లు, స్ట్రీట్ లైటింగ్, సెంటర్ మీడియన్ లు, బ్యూటిఫికేషన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు రావాలని ,అందుకు సంబంధించిన సాంకేతిక సహకారం జీవీఎంసీ అందిస్తుందని హెచ్పిసిఎల్ అధికారులకు కమిషనర్ తెలిపారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజల అవగాహన కొరకు గుడ్డ సంచులను హెచ్పిసిఎల్ సరఫరా చేయడం అందరికీ ఆదర్శప్రాయమని, అదే స్ఫూర్తితో మల్కాపురం హెచ్పిసిఎల్ ప్రాంతంలో కానీ ,కాలనీలలో గాని ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణహితమైన వస్తువులను ప్రజలకు అందుబాటులో లభించేలా ప్రజల అవగాహన కొరకు ఒక శాశ్వతంగా స్టాల్ ను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. అలాగే విశాఖ నగర ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నగర పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఒక చిన్న మంచి అలవాటు ఒక పెద్ద మార్పు ను తీసుకురావచ్చని కమిషనర్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు . అనంతరం హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (వి ఆర్) రమేష్ కృష్ణన్ మాట్లాడుతూ విశాఖ నగరంలో హెచ్పీసీఎల్ విశాఖ రిఫైనరీ ప్రతి సంవత్సరం స్వచ్ఛ విశాఖ అభివృద్ధి , విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రజల అవగాహన కొరకు స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాలు జీవీఎంసీతో కలిసి 15 రోజులు పాటు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. 2025 జులై 1 నుండి 15వ తేదీ వరకు స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాల్లో భాగంగా అవగాహనపరమైన అంశాలతో జీవీఎంసీ అన్ని జోన్లలో ప్రచారం కొరకు 8 స్వచ్ఛ రథాలు, నాలుగు బృందాలతో వీధి నాటకాలు, ఒక పప్పెట్ షో బృందాన్ని , 3 ఎఫ్ఎం రేడియోల ద్వారా బ్రాడ్ కాస్టింగ్ కార్యక్రమాలను , నగరంలో 12 పెద్ద సైజు హోర్డింగ్లను ఏర్పాటు చేయడమైనదని, ప్లాస్టిక్ వస్తువులను, క్యారీ బ్యాగులను విడనాడాలంటూ ప్రజల అవగాహన కొరకు వస్త్ర సంచులను కూడా ప్రజలకు అందించడం జరుగుతుందని కమిషనర్ కు తెలిపారు. అనంతరం కమిషనర్ హెచ్పిసిఎల్ అధికారులతో కలిసి స్వచ్ఛ రథాలను ప్రారంభించి, వస్త్ర సంచులను ప్రదర్శించారు. వీధి నాటక బృందాలు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులనే వినియోగించాలనే సందేశాలతో రూపొందించిన వీధి నాటకాలను అందరూ తిలకించి, నగరంలో ప్రజల అవగాహన కొరకు వీధి నాటకాలు చాలా బాగా ప్రదర్శించారని వారిని ప్రత్యేకంగా కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, హెచ్పీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు, ఉన్నతాధికారులు,పిఆర్ కన్సల్టెంట్ ఎం కె వి ఎల్ నరసింహం ( కాళీ), శానిటరీ సూపర్వైజర్ జనార్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీలకు ట్యాబ్ లను అందించిన మేయర్, జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చేరవేయాలని మంచి సంకల్పంతో మెప్మా, జీవీఎంసీ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు ట్యాబ్ లను అందించడమైందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి నేడు 50 మంది ఆర్పీలకు ట్యాబ్ లను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరవేసేందుకు రిసోర్స్ పర్సన్స్ ఎంతో కీలకమని, వారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు పూర్తి వివరాలతో కూడిన ట్యాబ్ లను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. నగరంలో రిసోర్స్ పర్సన్స్, ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని మేయర్ తెలిపారు. గత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్పీలను తొలగిస్తుందని ప్రచారం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆర్పీలను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించే ప్రక్రియ జరపలేదన్నారు. ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డు ఎక్కిందంటే అందులో ఆర్పీల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో 1048 మంది రిసోర్స్ పర్సన్స్ పని చేస్తున్నారని, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) జీవీఎంసీ సంయుక్తంగా 1191 ట్యాబ్ లను రూ.3.93 కోట్లతో కొనుగోలు చేయడమైనదని తెలిపారు. ఈ ట్యాబులలో లేటెస్ట్ టెక్నాలజీతో ప్రభుత్వ పథకాలన్నీ ఉంటాయని, వీటి ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలను అందించవచ్చునన్నారు. మెప్మా ద్వారా వచ్చే అన్ని పథకాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసి అర్హత ఉన్న వారందరికీ అన్ని సేవలు అందించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాలు అందించడంలో, విధుల నిర్వహణలో ప్రత్యేక కార్యాచరణ కనబరిచిన జీవీఎంసీ యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం.సత్యవేణి ని నగర మేయర్, కమిషనర్ అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఏపీడీలు, సి ఓ లు, డిఎంసి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 138 వినతులు



**విశాఖపట్నం, జూలై, 7 మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 138 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో కమీషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 138 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 03, 2వ జోన్ కు 26, 3వ జోన్ కు 23, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 15, 6వ జోనుకు 14, 7వ జోనుకు 01, 8వ జోన్ కు 12, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 35 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగమునకు 08, రెవెన్యూ విభాగమునకు 16, ప్రజారోగ్య విభాగమునకు 13, పట్టణ ప్రణాళిక విభాగమునకు 64, ఇంజినీరింగు విభాగమునకు 24, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 138 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు అందుబాటులో జీవీఎంసీ హెల్ప్ లైన్ నంబర్లు



**విశాఖపట్నం, జూలై, 7 మేజర్‌న్యూస్ :** విశాఖ నగరంలో జులై 9వ తేదీన జరుగబోయే గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం జీవీఎంసీ హెల్ప్ లైన్ ,టోల్ ఫ్రీ నెంబర్ లను ఏర్పాటు చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో లక్షలాదిమంది భక్తులు 32 కిలోమీటర్లు ప్రదక్షణ చేస్తారని వారి సౌకర్యార్థం జీవీఎంసీ హెల్ప్ లైన్ నెంబర్ 0891-2507225, సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 లను ఏర్పాటు చేసిందని, భక్తులకు జీవీఎంసీ తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు, వైద్య శిబిరాలు మొదలైనవి ఏర్పాటు చేసిందని , భక్తులకు కల్పించు సౌకర్యాల్లో అవరోధాలు అవంతరాలు ఏర్పడినట్లయితే అత్యవసర పరిస్థితులలో పైన తెలుపబడిన టోల్ ఫ్రీ నెంబర్ గాని హెల్ప్ లైన్ నెంబర్ కి గాని ఫోన్ చేసి తగిన సేవలు పొందవచ్చని కమిషనర్ తెలిపారు.

## నేడు జోన్-2 లో తాగునీటికి అంతరాయం



**విశాఖపట్నం, జూలై, 7 మేజర్‌న్యూస్ :** జీవీఎంసీ త్రాగు నీటిని సరఫరా చేయు ప్రధాన వనరు అయిన గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ నుండి త్రాగు నీటిని పంపింగ్ చేయు ప్రధాన పైప్ లైన్ మారికవలస గ్రామము వద్ద పైప్ లైన్ లీకేజీ కారణంగా వాటి యొక్క మరమ్మతుల చేయు నిమిత్తం జూలై 08 మంగళవారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోన్-2 పరిధిలో వార్డ్ నెం.5 యందు బోయపాలెం హౌసింగ్ కాలనీ, పరదేశి పాలెం, బోరవానిపాలెం, సాయిరాం కాలనీ, మారికవలస ఆర్.జి.కే, వై.యస్.ఆర్ కాలనీ,శారదా నగర్, శివ శక్తి నగర్, కొమ్మాది తదితర ప్రాంతాలు. వార్డ్ నెం.6 యందు కొమ్మాది విల్లేజ్, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం, రిక్షా కాలనీ, వైభవ నగర్, పి.యం.పాలెం,కే1,కే2,కే3, ఎం1 హౌసింగ్ కాలనీ. వార్డ్ నెం.7 యందు వాంబే కాలనీ, చంద్రం పాలెం, కళానగర్, కృష్ణ నగర, యన్,జి.ఓస్. కాలనీ,స్వతంత్ర నగర్, గణేష్ నగర్, మిధిలాపూరి వుడా కాలనీ, ఓల్డ్ మధురవాడ, పిలకవాని పాలెం. మరియు వార్డ్ నెం.8 యందు రెవిన్యూ లేఔట్, షిప్ యార్డ్ కాలనీ, బింద్రా నగర్ మెదలగు ప్రాంతములకు నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరుచూ, అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్లు ద్వారా ప్రజలకు నీటిసరఫరా చేయబడుతుందని కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

## క్లీనికల్ రీసెర్చిపై గీతం ఫార్మశీ కళాశాల సదస్సు



**విశాఖపట్నం, జూలై, 7 మేజర్‌న్యూస్ :** ఫార్మశీ విద్యను అభ్యసిస్తున్న వారికి క్లీనికల్ రీసెర్చిలో గల ఉపాధిఅవకాశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో సోమవారం తేది: 07-07-2025న ప్రత్యేక సదస్సును నిర్వహించారు. పూణెకు చెందిన క్లీనోవీ రిసెర్చి ప్రైవేటు లిమిటెడ్ డైరక్టర్ డాక్టర్ ఐ.రాధిక ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగిస్తూ ఔషధ రంగంలో క్లీనికల్ రీసెర్చికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఫార్మశీ విద్యార్థులు నిరంతరం అభ్యసకులుగా కొత్త విషయాలను నేర్చుకుంటూ ఎదగాలన్నారు. భావప్రకటన సామర్థ్యం, పరిశోధనల పట్ల ఆసక్తి, ఎంపిక చేసుకున్న అంశాలపై లోతైన అవగాహన ద్వారా అంచెలంచెలుగా ఎదగాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఫార్మశీ పట్టభద్రులకు క్లీనికల్ రీసెర్చి అసోసియేట్స్, క్లీనికల్ రీసెర్చి కో-ఆర్డినేటర్, ఫార్మకోవిజలెన్స్ అసోసియేట్స్ వంటి విభాగాలలో అపార ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. సదస్సు వివిధ విభాగాల సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొని ప్రసంగించారు.

## సబ్ జైల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన హరిబాబు




**పాలకొండ, జూలై 7, మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవా సంస్థ అధ్యక్షుడు కె.హరిబాబు పాలకొండ లో ఉన్న సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఖైదీలకు అందుతున్న వసతి సదుపాయాలు మరియు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో పాలకొండ మండల న్యాయ సేవా సంస్థ అధ్యక్షురాలు సి హెచ్ హరిప్రియ ,న్యాయవాదులు సింహాచలం,ఎం.వెంకటేశ్వర్‌రావు,ఆనందరావు మరియు సబ్ జైలు అధికారి శ్రీ బి.జోగులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో ప్రసాద్



**సీతానగరం జూలై 7 మేజర్ న్యూస్:** సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం నాడు ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ పరిశీలించారు ఈ మేరకు శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడుతూ బ్యాచ్ ల వారిగా ప్రభుత్వ నిర్వహిస్తున్న 90 రోజుల కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు . అనంతరం ఈ శిక్షణ కార్యక్రమంలో కుట్టిన డ్రస్సులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో శిక్షణరాలు ఈశ్వరమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి



**గరుగుబిల్లి, జూలై 7, మేజర్ న్యూస్:** ప్రస్తుత సీజన్ లో వైద్య సిబ్బంది గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని పార్వతీపురం మన్యం జిల్లా హెల్త్ మరియు వెల్నెస్ కేంద్రాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం వినోద్ కుమార్ అన్నారు.మండల పరిధిలో ని ఉల్లిభద్ర గ్రామంలోని హెల్త్ మరియు వెల్నెస్ కేంద్రమును సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ కుమార్ వెల్నెస్ కేంద్రములోని రికార్డులను పరిశీలించి ప్రతిరోజు నమోదు అవుతున్న ఓపి వివరాలు,వారికి నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, మందులు చికిత్స తదితర వివరాల ను సిబ్బందిని అడిగి తెలుసుకున్నా రు.అనంతరం డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని పేర్కొ న్నారు.వైద్య సిబ్బంది అందుబాటు లో ఉంటూ వెల్నెస్ కేంద్రాల పరిధిలో ని ప్రజలు వైద్య సేవలు వినియోగిం చుకునేలా చూడాలన్నారు.అదే విధంగా గర్భిణీల ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవం అయితే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని పుట్టిన వెంటనే బి.సి.జి, పోలియో హైపటైటిస్ "బి" జీరో మోతాదు ఇస్తారు కనుక ఆస్ప త్రుల్లో ప్రసవం తల్లి బిడ్డ సుర క్షితం అని వారికి వివరించాలని సిబ్బందికి సూచించారు.104 వాహనంలో మందుల లభ్యత, ఈసీజీ పరికర%శీ% పనితీరు పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో వైద్యాధి కారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్, సూపర్వైజర్ ప్రసాద్, రవణమ్మ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్ లు మరదాన గంగాభవాని,104 సిబ్బంది దుర్గాప్రసాద్, శంకర్రావు, తదితరులు వున్నారు.




## త్వరతగతిన అర్జీలను పరిష్కరించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ హితవు



**పార్వతీపురం, జూలై 7, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు హితవు పలికారు. సమస్య పరిష్కారంతో అర్జీదారులకు మేలు జరిగాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధా రాణి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 109 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో 48 గం.ల్లోగా పరిష్కరించాలని అన్నారు.కాగా పీజీఆర్ఎస్ కు అందిన అర్జీల వివరాలు.తోటపల్లి దేవాలయ ప్రాంగణంలో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని ఆవాల పకీరు నాయుడు, ఇతరులు కోరుతూ కలెక్టర్ కు అర్జీని అందజేశారు.గోశాల నిర్మాణానికి సంబంధించి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న భూమిని సబ్ కలెక్టర్ పరిశీలించారని, అనుమతులు మంజూరు చేస్తే గోశాలకు షెడ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తూ దరఖాస్తు తోటపల్లి సర్పంచ్ ఆవాల సింహాచలం కోరారు.కొమరాడ మండలం గుమ్మడ గ్రామానికి చెందిన ఎన్. రవణమ్మ తనకు కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు.హిమోఫిలియా వ్యాధిగ్రస్తుడైన తనకు రక్తమార్పిడి నిమిత్తం పెన్షన్ మంజూరు చేయాలని పార్వతీపురం మండలం జమదల గ్రామానికి చెందిన బి.కిషోర్ కోరారు.కుల ధ్రువీకరణ పత్రంలో కులం తప్పుగా నమోదైనందున, దానిని సవరించాలని పార్వతీపురం మండలం తెలినాయుడు వలస గ్రామానికి చెందిన కె.కిరణ్ కోరారు. తన భూమిని ఆన్ లైన్ నందు నమోదు చేయించి, ఫారం -1బి అడంగల్ ఇప్పించాలని మక్కువకి చెందిన ఎల్. సూరమ్మ అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల బెడద నివారించండి...!



- మున్సిపాలిటీలో మురుగు తీత పనులు చేపట్టండి
- ప్రభుత్వ కార్యాలయాల సముదాయం దారి బాగు చేయండి
- ఉద్యోగులను వేధిస్తున్న మరుగుదొడ్ల సమస్య పరిష్కరించండి
- జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పార్వతీపురం, జూలై 7, మేజర్ న్యూస్ :** ఇటీవల కురుస్తున్న వర్షాలకు పార్వతీపురం మన్యం జిల్లాలో పెరిగిన దోమల బెడదను నివారించేందుకు చర్యలు చేపట్టాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం పార్వతీపురం మండలం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభికతో కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గం చైర్మన్ సిరిపల్లి సాయి శ్రీనివాస్, జిల్లా నాయకులు కోనా కిరణ్ కుమార్, పాలక రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం మున్సిపాలిటీ తో పాటు జిల్లాలో పరిధిలోని వేధిస్తున్న దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పార్వతీపురం మున్సిపాలిటీలో మురుగు కాలువల్లో మురుగు తీత పనులు చేపట్టాలన్నారు. గత కొంతకాలంగా మురుగు తీత పనులు చేపట్టకపోవడం వలన దుర్గంధం తో పాటు దోమల బెడద అధికమైందన్నారు. కాబట్టి తక్షణమే మురుగు కాలువల్లో మురుగు తీత పనులు చేపట్టాలని కోరారు. దోమల నివారణకు ఏసియన్ పిచికారి, గంబూషియా చేపల విడుదల, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అలాగే పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ కార్యాలయ సముదాయానికి రాకపోకలు సాగించే రహదారి గోతులమయమవ్వటంతో, ఉద్యోగులు ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆ గోతుల్లో వర్షపు నీరు నిలబడి అవస్థలకు గురి చేస్తోందన్నారు. కాబట్టి తక్షణమే ఆ గోతులను పూడ్చాలన్నారు. అక్కడ పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులకు మరుగుదొడ్ల సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే వారి మరుగుదొడ్ల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: ఎస్పీ మాధవ్‌రెడ్డి



**పార్వతీపురం, జూలై 7, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త,అత్తారింటి వేధింపులు,భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 16 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## విశ్వభారతి పాఠశాలపై చర్య తీసుకోవాలంటూ ఫిర్యాదు



- ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహణ
- అర్హత లేని ఉపాధ్యాయతో పాఠశాలలో విద్యా బోధన
- పాఠశాలలో పుస్తకాల పేరుతో అధిక ధరల వసూళ్లు
- టీసీ లిచ్చేందుకు ఇబ్బందులకు గురి చేస్తున్న యాజమాన్యం
- చర్యలు తీసుకోవాలంటూ జెసికి ఎఐఎస్ఎఫ్ నాయకులు వినత పత్రం

**మక్కువ, జూలై 7 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న విశ్వ భారతి పాఠశాల యాజమాన్యం అక్రమాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలంటు అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాడు జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రము అందజేశారు. జిల్లా కలెక్టర్ ఫిర్యాదు విభాగంలో విద్యార్థి సంఘ నాయకులు అందజేసినఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. మక్కువ మండల కేంద్రంలో గల విశ్వ భారతి పాఠశాల ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా. ఐ సి ఎస్ సి , సీబీఎస్సీ అనుమతులు ఉన్నట్టు పాఠశాల బయట పెక్సీలు ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు తమ ఫిర్యాదులు పేర్కొన్నారు. ఇటీవల ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టడంతో తో ఫ్లెక్సీలు తొలగించారని జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. పాఠశాలలో పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్న దానిపై దర్యాప్తు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫీజు వివరాలు నోటీసు బోర్డులో పెట్టడం లేదని , విద్యార్థులు పాఠశాలలో చేరకముందు ఒక ఫీజు చెబుతూ , తీర పాఠశాలలో చేరిన తర్వాత అధిక ఫీజును వసూలు చేస్తున్నారన్న తల్లిదండ్రుల ఆరోపణపై దర్యాప్తు నిర్వహించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు టిసి అడిగితే పాఠశాల యాజమాన్యం ఇబ్బందులు పెడుతున్నారని తమ ఫిర్యాదుల పేర్కొన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అర్హతలపై విచారణ చేపట్టాలని కోరుతూ జిల్లాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేశారు. మక్కువ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న విశ్వ భారతి పాఠశాల యాజమాన్యం అక్రమాలపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలని , లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు బి రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హరి కృష్ణ, దుర్గాప్రసాద్ , వికాస్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనపై ప్రజల్లో సంతోషం

**గరుగుబిల్లి, జూలై 7, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని.... అదే విధంగా ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు అంబటి రామకృష్ణ అన్నారు. మండల%శీ%లోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని పిట్టలమెట్ట



గ్రామంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు.ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు అంబటి రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సర పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,అదే విధంగా రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగు తుం దన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల వేతనాలు నిర్ణత సమయానికే చెల్లించాలి



**పార్వతీపురం, జులై 7, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న సివిల్ సప్లై గోదాములలో పని చేస్తున్న హమాలీలకు నెలవారీ పడాల్సిన కూలి డబ్బులు సక్రమంగా పడకపోవడం చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పార్వతీపురం మన్యం జిల్లా హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ అన్నారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ హమాలీలకు ప్రతీ నెల 10వ తేదీన పడాల్సిన బిల్లు నెల దాటినా పడడం లేదని దాంతో అప్పులు చేసి బ్రతకవలసివస్తుందన్నారు. కనుక అధికారులు దయతలచి హమాలీల కూలి డబ్బులు ప్రతీనెల 10వ తేదిన వచ్చేలా చూడాలని, అలాగే ప్రతీ నెల మధ్యాహ్న భోజన పథకానికి సంబందించి 25కేజీల బియ్యం ప్రతీ గ్రామంలో ఉన్న స్కూళ్లకు తీసుకుపోవాలంటే హమాలీలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, కొన్ని స్కూళ్ళకి వెహికల్ వెల్లలేని పరిస్థితులు ఎదురౌతున్నాయని, దాంతో సుమారు 100 నుండి 200 మీటర్లు బియ్యం8 బస్తాలు తీసుకుపోవాలంటే చాలా కష్టతరమౌవుతుందన్నారు. అంతే కాకుండా దానిపై వచ్చే కూలి రేటు కూడా తక్కువే కనుక అదికారులు ఆలోచించి ఎప్పటిలాగే డీలర్ వద్ద ఎండిఎం దించుకునే వెసులుబాటు కల్పించాలని కోరుచున్నామన్నారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## బాడంగిలో సుపరిపాలన తొలి అడుగు



**బాడంగి, జూలై 7, మేజర్ న్యూస్:** సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమం సోమవారం బాడంగి గ్రామంలో ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనివాసరావు సర్పంచ్ కండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు వారు ఇంటింటికీ సందర్శించి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందని వారన్నారుఇంటింటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పింఛన్లు పెంపు, తల్లికి వందనం ప్రభుత్వం అమలు చేసిందని ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని వారు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు చింతాడ రమేష్, అంబటి గణపతి టిడిపి పార్టీ గ్రామ నాయకులు అభిమానులు గ్రామస్థులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గదభవలసకు స్మశాన వాటికకు స్థలం, రహదారి సౌకర్యం కల్పించాలి



**బాడంగి, జూలై 7, మేజర్ న్యూస్:** గిరిజన గ్రామమైన గదభవలస గ్రామానికి స్మశానానికి సరైన స్థలం కేటాయించి రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏ సురేష్ ఆధ్వర్యంలో పలువురు గదభవలస గ్రామస్తులు సోమవారం తాహల్దార్ కె. సుధాకర్ కు వినతి పత్రం అందించారు భూమిలేని నిరుపేద గిరిజనులకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని మహిళా గిరిజలంతా తహసీల్దార్ ను కోరారు.

## నూతన వరి వంగడం పరిశీలన



**పాలకొండ, జూలై 7, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగ వ్యవసాయ పరిశోధన స్థానం మారుటేరు వారు నూతనంగా రూపకల్పన చేసిన MTU 1426 వరి రకాన్ని (మినికిట్) పాలకొండ మండల వ్యవసాయ అధికారి S.S.R.V ప్రసాద్ అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు కి పరిశీలన నిమిత్తం అందజేశారు. ఈ MTU 1426 రకాన్ని RNR 15048 రకంతో పోల్చి చూడడానికి RNR 15048 రకం విత్తనాలని కూడా అందజేశారు. ఈ 1426 రకం యొక్క కాలపరిమితి ఖరీఫ్ లో 130 రోజులు మరియు రబీ లో 125 రోజులు ఉండి అగ్గి తెగులు మరియు దోమపోటును తట్టుకుంటుంది. ఈ మినికిట్ ను రైతు ప్రసాదరావు తన పొలంలో పండించి ఈ రకం యొక్క లక్షణాలు మరియు ఈ ప్రాంతానికి అనువుగా ఉన్నదా లేదా అనే విషయాలను తెలుసుకొని పరిశోధన స్థానం వారికి తెలియజేస్తారు. ఈ ప్రాంతానికి అనుకూలంగా వున్నట్లయితే ఈ రకాన్ని మిగిలిన రైతులకు కూడా ఏపీ సీడ్స్ వారి ద్వారా ప్రభుత్వం వారు సరఫరా చేస్తారు. రైతు ఖండాపు ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ తన 58 ఏళ్ల వ్యవసాయ అనుభవంలో దాదాపు 140 వరకు వరి వంగడాలను పరిశీలన చేశాను అని అలాగే వీటికి తను చాలా ప్రాధాన్యత ఇస్తానని తెలియజేశారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఈ మినికిట్ లు అందజేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయశాఖ అధికారులు కు కృతజ్ఞతలు తెలిపారు.

## 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**బొబ్బిలి, జూలై 7, మేజర్ న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ మునకాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా స్థానిక జండా మహల్ సెంటర్ వద్ద కార్మికులతో కరపత్రాలను విడుదల చేశారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఎజెండాను మరింత నిర్దాక్షిణ్యంగా అమలు జరుపుతూ ఎన్నో పోరాటాలు జరిపి, ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టి సాధించిన కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోళ్లుగా అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులను ,ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలనింటిని భూస్థాపితం చేస్తుందని అలాగే కార్మికుల అమలులోకి వస్తే ఎనిమిది గంటల పనిదినం , కనీస వేతనాలు చట్టం, సామాజిక భద్రత చట్టం, సంఘం పెట్టుకొనే హక్కు, సంఘాల రిజిస్ట్రేషన్లు, సంఘాల గుర్తింపు ,సమిష్టి బేరసాల హక్కు ,సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులు, అన్ని తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని అందుకు దేశవ్యాప్త సమ్మెలో కార్మిక ఉద్యోగ వర్గాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలుసు వెంకట సత్యనారాయణ. గొల్లపల్లి తవుడు. లక్ష్మణ. సింహాచలం. తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి



**రామభద్రపురం, జూలై 7 (మేజర్ న్యూస్):** మండలంలోని బూసాయవలస గ్రామంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావుల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా సామాజిక పింఛన్లు పెంపుదల, తల్లికి వందనం కార్య క్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే ఉచిత గ్యాస్ బండ్ల పంపిణీ చేపట్టామన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని వారు తెలి పారు. ఈ మేరకు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ గంటసాయి, తెలుగుదేశం నాయకులు వంగపండు భీమునాయుడు, కల్లూరు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పంచాయతీ రాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపీపీ గేదెల



**రామభద్రపురం, జూలై 7 (మేజర్ న్యూస్):** వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎల్ కోట ఎంపీపీ అలాగే జిల్లా ఎంపీపీ సంఘము అధ్యక్షుడు అయిన గేదెల శ్రీనివాసరావును పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడనట్లు ఎంపీపీ తెలిపారు సోమవారం ఎల్ కోట లో ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ తన పై గల నమ్మకం తో జిల్లా పెద్దల సూచనల మేరకు నాకు రాష్ట్ర స్థాయి పదవిని వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పగించారు అని నాకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన పెద్దలు బొత్స సత్యనారాయణ గారికి జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు కబడి శ్రీనివాసరావు కి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ్ కమిటీ అధ్యక్షులు వెన్నపూసరవీధునాథ్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు అలాగే నాకు అప్పచెప్పిన ఈ బాధ్యతలను బాధ్యతగా నిర్వహించి పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టతకు పార్టీ ప్రతిష్టకు మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు ఎంపీపీ కి ఈ పదవి రావడం పట్ల ఎల్ కోట మండలం వైసీపీ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ అన్ని గ్రామాల వైసీపీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు

## ప్రభుత్వ విప్ పుట్టినరోజు సందర్భంగా పుస్తకాలు,పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయాలి : మధు



**గరుగుబిల్లి, జూలై 7, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పుట్టినరోజు సందర్భంగా మండలం నుంచి శుభాకాంక్ష లు తెలిపేందుకు వెళుతున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,బొకేలు,పూలదండలు, బదులుగా పుస్తకాలు, పెన్నులు, అందజేసి శుభాకాంక్షలు తెలియ జేయాలని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు అన్నారు.మండల పరిధిలోని నాగూరు గ్రామంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.శాసనసభ్యులు మరి యు ప్రభుత్వ విప్ తోయక జగదీ శ్వరి పుట్టినరోజు వేడుకలు మంగళ వారం గుమ్మలక్ష్మీపురంలో జరుగు తాయన్నారు.ఈమేరకు శాసనస భ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కోరిక మేరకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేసేందుకు మండలం నుంచి తరలి వెళ్ళనున్న ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, పుస్తకాలు, పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయాలని మధుసూదన రావు కోరారు.అందజేసిన పెన్నులు, పుస్తకాలను పాఠశాలలో చదువు తున్న పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

# నవధాన్యాలతో అధిక పంట దిగుబడి



**బాడంగి, జూలై 7, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఆనందరావు సోమవారం బాడంగి గ్రామంలోని పిఎండిఎస్ ఫీల్డ్ను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలపై అవగాహన కల్పించారు ప్రత్యేకంగా నవధాన్యాల విత్తనం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. "నవధాన్యాలు వలన నేలశక్తి పునరుద్ధరించబడుతుంది. ప్రతి ధాన్యం గింజ ఒక ప్రత్యేకమైన పోషకతత్వాన్ని కలిగి ఉంటుంది. ఇవి మట్టిని శక్తివంతంగా మార్చి, పంటకు అవసరమైన పోషకాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని ఆయన పేర్కొన్నారు. దీంతో పంట దిగుబడి మెరుగుపడతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎన్ ఎఫ్ ఏ రమేష్ , ఎమ్ టి తులసి, ఎల్ 2 వై.సత్యనారాయణ , వి ఏ ఏ ఎం. జయలక్ష్మి , ఐ సి ఆర్ పి లు రామలక్ష్మి , ట్రైనీ గౌరీ, చెన్నమ్మ, రైతులు పాల్గొన్నారు

## వైకాపా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

### భోగాపురం వైకాపా మండల కన్వీనర్ ఉప్పాడ



**పూసపాటి రేగ/భోగాపురం, జూలై 7 (మేజర్ న్యూస్):** నెల్లిమర్ల నియోజకవర్గం వైకాపా విస్తృతస్థాయి సమావేశం డెంకాడ మండలంలోని పినతాడివాడ సమీపంలో జరగను న్నదని ఈ సమావేశాన్ని భోగాపురం మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు విజయవంతం చేయాలని భోగాపురం వైకాపా మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామాల్లో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం విస్తృత స్థాయి సమావేశానికి హాజరవ్వాలన్నారు. వైకాపా అధినేత ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించే విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణ రాజు తో పాటు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కూడా హాజరవుతారని, రాజశేఖర్ రెడ్డి కి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం విస్తృత స్థాయి సమావేశం ఉదయం10 గంటలకు నిర్వహించిన జరుగుతుందని ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం



**చీపురుపల్లి జూలై 7 మేజర్ న్యూస్:** చీపురుపల్లి శివారులో కొత్తగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు గులివిందల వెంకట రామ్మోహన్ రావు దంపతులు రూ.50,116 లు విరాళంగా ఇచ్చారు. పట్టణంలోని కొత్తగవిడి వీధి కి చెందిన గులివిందల వెంకట రామ్మోహన్ రావు, రమణి దంపతులు గులివిందల వెంకట రామారావు, తేజోవతి జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణ ట్రస్ట్ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్ వి జి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, దాసరి రవి దిలీప్ కుమార్ ధనుక, గుడ్ల శ్రీనివాసరావు, బాల నాగు లకు విరాళాన్ని అందజేశారు.

## షిరిడి సాయి సన్నిధిలో ముందస్తు గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభం



**పూసపాటిరేగ, జూలై 7, మేజర్ న్యూస్:** మండలంలో కెందువల సమీపంలో ఉన్న శిరిడి సాయి సన్నిధిలో గురు పౌర్ణమి ముందస్తు వేడుకలు సోమవారం నుండి ప్రారంభమ య్యాయి. ఆలయ పరిసర ప్రాంతాలకు ఇప్పటికే సుదూర ప్రాంతాల నుంచి సాయి సేవకులు, రిత్వికులు, భక్తులు చేరుకొని ఆలయ సన్నిధిలో నిర్వహించే హోమాలు, ప్రత్యేక యజ్ఞాలలో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో నా అతి పెద్ద అయిన సాయి స్తూపం లో 5 లక్షల సాయి కోటి పుస్తకాలను నిక్షిప్తం చేసేందుకు ఏర్పాట్లు కూడా చురుగ్గా సాగుతున్నాయి. సాయి కోటి పుస్తకాలకు బాబా సన్నిధిలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ వస్తున్నారు. అదే విధంగా స్వామివారి కల్కి సేవతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన సాయి కోర్ట్ పుస్తకాలను కూడా ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. బుధవారం నుంచి ఒక రోజు పాటు నిర్విరామంగా సాయి సేవకుల ఆధ్వర్యంలో ఓం సాయి శ్రీ సాయి నిరంతర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సాయి గురువుగారు అయిన విజయరామయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. గురు పౌర్ణమి రోజు అయినా గురువారం స్వామివారి దర్శనానికి 30 వేల మందికి పైగా వస్తారని సాయి నిర్వాహకులు అంచనా వేయడంతో ఆ రోజున షిరిడి సాయి సత్య వ్రతాలతో పాటు, సాయి మహా దర్శనం తో పాటు మహా అన్న ప్రసాదం, సాయి స్థూపం లో పుస్తకాలను భక్తులచే నిక్షిప్తం చేసే విధంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నట్లు సాయి నిర్వాహకులు తెలిపారు.

## బాబు పాలనపై జనం అసంతృప్తి



**రామభద్రపురం, జూలై 7 మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ముందు ప్రజలను చీటింగ్ చేసేలా మానిఫెస్టో తీసుకొచ్చి ఇప్పుడు అమలు చేయకపోవడంతో చంద్రబాబు పాలనకు చరమ గీతం పాడే దిశగా ప్రజలు అడుగులు వేస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల వైసీపీ కార్యాలయంను సందర్శించారు. ఈ సం దర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఎన్నికల్లో సాధ్యంగానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను విస్మరించడం చంద్రబాబుకు అలవాటైపోయిందన్నారు. ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకుని గెలవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఏడాదికే చంద్రబాబు పాలనపై ప్రజలకు విసుగెత్తిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కావు లక్ష్మణరావు, రామభద్రపురం పాల సొసైటీ అధ్యక్షులు చొక్కావు రామకృష్ణ, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిర్ల చంద్రశేఖర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు దర్రు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి

**గుమ్మలక్ష్మీపురం, జూలై 7. (మేజర్ న్యూస్):** కురుపాం,పార్వతీపురం ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్స్ లో రక్తం కొరత అధికంగా ఉందని,మన గ్రామంలో,మన ప్రాంతంలో ఎవరికి అయినా అత్యవసరంగా రక్తం కావాలన్న తక్షణమే ఏర్పాటు చేయడం జరుగుతున్నప్పటికి మన బాధ్యతగా రక్తదానం కూడా చేయాలనీ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకరరావు అన్నారు. కనుక రక్తదానం చేయడానికి దాతలు స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరుతున్నామనీ సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు ముందుగా రక్తదాతల పేర్లను నమోదు చేసి బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగితుందన్నారు.రక్తదానానికి సిద్ధపడిన ప్రాణదాతలు క్రింది నంబర్లకు సంప్రదించవలసిందిగా మనవి చేసుకుంటున్నామని అన్నారు.

## పాతరేగలో ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలి



**రామభద్రపురం, జూలై 7 (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని పాతరేగ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం చేపట్టాలని గ్రామ మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రత్నంతో కలిసి ఈ సమస్య వివరించారు. గత కొన్ని నెలల కిందట ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందడంతో ఈ పోస్టు ఖాళీగా ఉందని, దీనివలన ఉపాధి పనులు గ్రామంలో జరగడంలేదని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకొని వెంటనే ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పెద్దింటి పైడివునాయుడు పాల్గొన్నారు.

## ఆకుమడుల్లో నీరు నిల్వ ఉండరాదు

**రామభద్రపురం, జూలై 7 (మేజర్ న్యూస్):** ప్రస్తుతం ఈ ఖరీఫ్ సీజన్లో



ఆకుమడుల్లో నీరు లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమరా శివ తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ నీరు నిల్వ ఉండడం వలన ఆకుమడులు కుళ్లిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే నారువేసిన 15 రోజుల తరువాత 3 నుంచి 4 కేజీల యూరియా వేయాలని, 3జీ గుళికలు కూడా వేయాలని సూచించారు. దీనివలన ఆకు బలంగా ఎదుగుతుందని తెలిపారు. అలాగే అన్నదాతా సుఖీభవ కింద జూలై 3వ వారంలో ప్రభుత్వం ఖాతాల్లో నగదు జమ చేస్తుందని, అర్హత ఉండి పేర్లు లేని రైతులు రైతు సేవా కేంద్రాల్లో గ్రీవెన్స్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆధార్, 1బీ, బ్యాంకు అకౌంట్లతో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఈవో పిల్లా వెంకటరమణ పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించాలి: శంభంగి



**బొబ్బిలి, జూలై 7, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతిని బొబ్బిలి పట్టణ మరియు నాలుగు మండలాల్లో 8 వి తేదీ మంగళవారం ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని వైఎస్సార్ విగ్రహాలను అన్నింటినీ శుభ్రంచేసి నూతన రంగులతో వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు అలాగే రక్త దాన శిబిరాలు, విద్యార్థులు కు పుస్తకాలు, పెన్సిల్,ఎరైజ్లు , రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేయాలని చెప్పారు. అలాగే బొబ్బిలి పార్టీ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమాల్లో పట్టణ మరియు నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులుశ్రేయోభిలాషులు పాల్గొనాలని కోరారు..

## సమ్మె నోటీసులు అందజేత



**పాలకొండ, జూలై 7 (మేజర్ న్యూస్):** లిజూలై 9 సమ్మె నోటీస్ అందజేసిన ప్రభుత్వ పాఠశాల కళాశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్, మధ్యాహ్న భోజన నిర్వహకులు సోమవారం పాలకొండ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేశారు మధ్యాహ్న భోజన నిర్వహకుల సంఘం ప్రభుత్వ పాఠశాల కళాశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు జులై 9న జరగబోవు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొనేందుకు సమ్మె నోటీసు అందజేశారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మండల అధ్యక్షులు బి అమరవేణి, మధ్యాహ్నం భోజనం నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సార్వత్రిక సమ్మెలో భాగంగా పాలకొండ మండలంలో ఉన్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు, స్కూల్స్ స్వీపర్లు పాల్గొంటారని తెలిపారు,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్నం భోజన నిర్వహణ నిమిత్తం విద్యార్థులకు చెల్లిస్తున్న మెనూ చార్జర్ పెంచాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం రోజురోజుకు మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణలో అనేక మార్పులు తీసుకొస్తుందని ఆ మార్పులకు అనుగుణంగా నిర్వాహకులకు పారితోషకాలు ఇవ్వకపోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన నిర్వాహకులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వహకుల సంఘం, స్కూల్స్ స్వీపర్ల సంఘం నాయకులు కే .గౌరమ్మ ,ఆర్. సావిత్రి, కే దుర్గమ్మ ,బి .చిన్నమ్మడు తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం మానవత్వానికి మచ్చుతునక

### బాలసదనంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ జగన్మోహనరావు



**గరుగుబిల్లి/పార్వతీపురం, జూలై 7, మేజర్ న్యూస్:** సేవా దృక్పథంతో చేసే కార్యక్రమాలు సామాజిక, మాన వత్వ విలువలను పెంపొందించేందు కు దోహద పడుతాయని పార్వతీ పురం మన్యం జిల్లా ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మో హనరావు పేర్కొన్నారు. పార్వతీ పురంలోని18 వార్డులో ఉన్న బాల సదనంలో సోమవారం డాక్టర్ జగన్ మోహన్ రావు సేవా కార్యక్రమంను నిర్వహించారు.అక్కడ ఐసిడిఎస్ సంరక్షణలో ఉన్న పిల్లలకు స్టీల్ వాటర్ బాటిల్స్,26 కేజీల బియ్యం, బిస్కట్లు అందజేశారు.ఈ సందర్భం గా వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న అనాథలు, పేదలకు నిత్యావసర వస్తు రూపంలో చేసే సాయం కొంతలో కొంత ఆదు కుంటుందని ప్రతీ సంవత్సరమూ వివిధ సందర్భాల్లో ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామ న్నారు.సాధ్యమైనంతవరకు ఎంతో కొంత సేవా భావాన్ని ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలని సేవా దృక్పథంతో చేసే కార్యక్రమాలు మనకెంతో సంతృప్తి నివ్వడంతో పాటు సామా జిక,మానవతా విలువలు పెంచుతా యన్నారు.ఈకార్యక్రమంలో సదనం ఇంచార్జి అన్నపూర్ణ,ఈ ఓ సత్తిబాబు, సిబంది ప్రవల్లిక, తదితరులు పాల్గొన్నారు.

## రూ.6 కోట్లతో పూడి-కేరంగి రహదారిని ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి





**పాచిపెంట, జూలై 7, మేజర్ న్యూస్:** గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నొక్కిచెప్పుతూ, ఈ రోజు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి పూడి నుండి కేరంగి మీదుగా మీలియా కంచురు వరకు నిర్మించిన 8 కిలోమీటర్ల రహదారిని అధికారికంగా ప్రారంభించారు. ఈ రహదారి రూ.6 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించబడింది. ఈ రహదారి ద్వారా మూడు గిరిజన పంచాయతీలు మరియు 20 గ్రామాలు ప్రత్యక్ష లబ్ధిదారులవుతాయి. వర్షాకాలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న డోలీ మోతల సమస్యకు ఈ రహదారి శాశ్వత పరిష్కారంగా మారుతుందని ప్రజలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణికి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబం సుస్థిర జీవితాన్ని గడిపేలా చర్యలు తీసుకుంటాం. ఈ రహదారి మార్గం గ్రామాల అభివృద్ధికి నాంది. ప్రభుత్వం ప్రజలతో కలిసి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది" అని మంత్రి తెలిపారు. ఈ రహదారి ద్వారా వైద్యం, విద్య, రవాణా, ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం కావడంతో గ్రామాల అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, గిరిజనులు పెద్దఎత్తున హాజరై, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రశంసించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రణాళికాబద్ధమైన చర్యల వల్ల గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఊపందుకుంటోందని అధికారులు తెలియజేశారు. ప్రజల మద్దతు, విశ్వాసం ప్రభుత్వంపై కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా గిరిజనుల జీవితాల్లో స్పష్టమైన మార్పు వస్తోందని, కూటమి ప్రభుత్వం చేపట్టిన పాలనా విధానాలు గ్రామీణ అభివృద్ధికి కొత్త దిశగా మారుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు పైన మంత్రివర్యులకు వివరించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించిన మంత్రి, ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మరియు పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్, ఎంపీటీసీలు పల్లేడ ఉమామహేశ్వరరావు, పాంచాలి ఉమామహేశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల కనక, కొరిపల్లి సురేషు, మతల బలరాము, ఎంపీడీవో, ఎమ్మార్వో మరియు తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సామూహిక వంటశాలల విధాన ప్రతిపాదన విరమించుకోవాలి



**గరుగుబిల్లి, జులై 7,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో అనేక మార్పులు తీసుకు రావడం జరుగుతోందని అయితే ఇందులో భాగంగా సామూహిక వంటశాలల పేరుతో మండలానికి రెండు చోట్ల కిచెన్లు ఏర్పాటు చేసి ప్రైవేట్ సంస్థలకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను అప్పుజెప్పే ప్రయత్నం చేస్తున్నారని,ఈవిధానం విద్యార్థులకు మధ్యాహ్నబోజన నిర్వాహకులకు తీవ్ర నష్టం చేస్తుంద ని సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ ఆరోపించారు.మండల కేంద్రంలో సోమవారం ఉల్లిభద్ర, గరుగుబిల్లి, రావుపల్లి, కొత్తూరు, తదితర పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావే శాలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితి నిర్ణయాలు వలన మధ్యాహ్న భోజనం పథకం తీవ్ర గందరగోళంగా మారే ప్రమాదం ఉందని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకపోగా ప్రైవేటు సంస్థల జోక్యం పెరిగి విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నా రు.2017 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈప్రతిపాదన తీసుకొచ్చి నప్పుడు మధ్యాహ్న భోజన నిర్వ హకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించినందున అప్పట్లో ఈప్రతిపాదన విరమించు కున్నారన్నారు.మరల కూటమి ప్రభుత్వం అదే అనాలోచిత విధా నంను అవలంబిస్తున్నదన్నారు.ఇదే జరిగితే ఖచ్చితంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహానికి ఈప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరణం రవీంద్ర, అంగన్వాడి యూనియన్ నాయకులు సావిత్రి, మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం నాయ కులు రోహిణి, అన్నపూర్ణమ్మ, తది తరులు పాల్గొన్నారు.

## వధూవరుల పరిచయ వేదిక ఆహ్వాన పత్రిక విడుదల



**విజయనగరం టౌన్ , జూలై 07, మేజర్ న్యూస్:** జిల్లా ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫైషనల్స్ అసోసియేషన్ (అవొపా) ఆధ్వర్యంలో వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ తెలియజేసారు. సోమవారం సంఘం కార్యాలయం వద్ద ఆహ్వాన పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 20వ తేదీన వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వివాహంలు జరగక సతమతమౌతున్న తరుణంలో అవొపా ఆధ్వర్యంలో వధూవరుల పరిచయ వేదిక అందరికి ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. పరిచయ వేదికకు అనూహ్య స్పందన లభిస్తుందని, నేటికీ 150 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఇవి 300 వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యదర్శి తవ్వా మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం ఈ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు గుంటూరు, విజయవాడ, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలో ఒకేసారి పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వేదిక పైన తమ బయో డేటా వివరాలు తెలియజేసే అమ్మాయిలకు ప్రోత్సాహకరంగా పట్టుచీర ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. జూలై 20 వతేదీన హాజరయ్యే అభ్యర్థులకు వేదిక వద్ద బయోడేటాలు పొందుపరచిన పుస్తకం,కిట్, ఫుడ్ కూపన్లు అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలుకు సేల్ 94405 56345, 86399 50503 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో ముమ్మిడిశెట్టి సత్యనారాయణ,కొల్లా వెంకట్రాజు తదితరులు హాజరుయ్యారు.

## అంటువ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు



**చీపురుపల్లి జూలై 7 మేజర్ న్యూస్:** పంచాయితీ పరిధిలో గ్రామస్తులకు ఎటువంటి అంటువ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి సిబ్బందికి సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామసభలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వస్తున్న వర్షాకాలం అంటువ్యాధులు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ క్లోరినేషన్ అదే విధంగా పాముల బెడద ఉన్న మెట్ట కాలనీ, సంఘోరుమెట్ట కాలనీ పరిధిలో పిచ్చి మొక్కలు తొలగింపు, ప్రతి వీధుల్లో పాడైన లైట్లు తొలగించి వెంటనే కొత్త లైట్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీధులలో చెత్తను వెంటనే తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయితీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి అనంతం, పతివాడ రాజారావు, పంచాయతీ కార్యదర్శి వై ఝాన్సీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత డబ్బాలు మాని సంక్షేమంపై దృష్టి సారించాలి: వైసీపీ



చీపురుపల్లి జూలై 7 మేజర్ న్యూస్: కూటమి నాయకులు సొంత డబ్బాలు మానుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడులు మాట్లాడారు. సంక్షేమ పథకాలను సంపూర్ణంగా అమలు చేయలేక తెలుగుదేశం కూటమి నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. సంక్షేమం అభివృద్ధి అనే పదాలకు కూడా కూటమి నాయకులకు అర్థం తెలియదని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన పథకాలను కాపీ కొట్టి సొంత పథకాలుగా డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అమ్మ ఒడి పేరుతో రాష్ట్రంలో సగానికి పైగా అర్హులకు పథకాన్ని అందజేయలేదు అన్నారు. రైతు సంక్షేమాన్ని పక్కనపెట్టి రైతు భరోసా కూడా ఇచ్చిన హామీ మేరకు అమలు చేయలేదన్నారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన కొరకు ఇచ్చిన హామీలను కూటమిపాలకులు గాలిలో కలిపారు అన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ తో పాటు డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున కూడా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారని వీరిద్దరు కూడా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను విమర్శించే అర్హత లేదన్నారు. విద్యా వ్యవస్థను బ్రస్టు పట్టించి విద్యార్థులకు అందజేస్తున్న స్కూలు బ్యాగుల్లో సైతం అవినీతికి పాల్పడుతున్నారన్నారు. వైసీపీ సమయంలో పాఠశాల అభివృద్ధి కోసం అమ్మ ఒడి పథకంలో వెయ్యి రూపాయలు కేటాయించినప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుతం విద్యార్థులకు అందజేస్తున్న తల్లికి వందనం పథకం పేరుతో రూ.2వేలు ఎందుకు మినహాయిస్తున్నారని వారు ప్రశ్నించారు. ఉచిత గ్యాస్ పేరుతో మూడు సిలిండర్లను ఎంతమందికి అందజేశారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో యువజన విభాగం నాయకుడు బెల్లాన వంశీ, ఎంపీటీసీ పతివాడ రాజారావు, పిఎసిఎస్ అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ, గవిడి సురేష్, ప్రచార విభాగం కార్యదర్శి ప్రభాత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ బాబు దృష్టికి మోడల్ స్కూల్ సీట్ల భర్తీ.!



- **సీట్ల భర్తీ లో అవకతవకలపై నేరుగా లోకేష్ బాబును కలిసేందుకు సమాయత్తం.!**
- **ప్రిన్సిపాల్ పాల్ ను వెనకేసుకొస్తున్న విద్యాశాఖ అధికారులు**
- **ప్రిన్సిపాల్ కు కొమ్ముకాస్తున్న డి ఈ ఓ, డిప్యూటీ డిఇఓ పైనా పిర్యాదు.!**

**మెరకముడిదాం జూలై 7 మేజర్ న్యూస్:** గర్భాం మోడల్ స్కూల్ వ్యవహారం రాష్ట్ర విద్యాశాఖమాత్యులు నారా. లోకేష్ దృష్టికి తీసుకెళ్లేందుకు బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు సమాయత్తమవుతున్నారు. గర్భాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై సీట్లు భర్తీ లో వచ్చిన ఆరోపణలు చిలికి, చిలికి గాలివాని గా మారాయి. మోడల్ స్కూల్లో సీట్ల భర్తీ లో జరిగిన అవకతవకలపై పూర్తి ఆధారాలతో ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ పై" మేజర్ న్యూస్ సూర్య దినపత్రిక "లో ఎప్పటి కప్పుడు కళ్ళకు కట్టినట్లు బాధితుల ప్రత్యక్ష సాక్ష్యాధారాలతో కథనాలు వెలువడ్డాయి. సీట్ల భర్తీ లో పొరపాట్లు జరిగాయని ప్రిన్స్ పాల్ పై జూన్ 21 న "నా పాఠశాల నా ఇష్టం- దొడ్డి దారిలో సీట్లు భర్తీ. అర్హులకు మొండి చేయి" జూన్ 22 న "ఆ పాఠశాలలో దొడ్డి దారిన రికమండేషన్ సీట్లు " జూన్ 23 న 534 బిసిడి కి సీటు లేదు, 519 ఓసి కి సీటు కేటాయింపు" జూన్ 25 న పది పరీక్షలో మూడవ స్థానము 90 మంది పాస్ అయితే 96గా రాయించుకున్న ప్రిన్సిపాల్" అంటూ కథనం. జూన్ 27 న మోడల్ స్కూల్ సీట్లు భర్తీలో రాజకీయ రిజర్వేషన్" జూన్ 29 న " మోడల్ స్కూల్ రిజల్ట్ పడిపోవడం దారుణం" జూన్ 30 న "ఫిర్యాదులపై విచారణకు జాప్యము ఏల " జూలై 3 న "మోడల్ స్కూల్ విద్యార్థులు మోసపోయారు" జూలై 6న మెరిట్- గిరిట్ జాంతా నహి! అంతా నా ఇష్టం. ఎమ్మెల్యే ఆదేశాలు భే ఖాతర్ " వంటి విమర్శనాత్మక కథనాలు" మేజర్ న్యూస్ సూర్య దినపత్రిక"లో ఆధారాలతో కూడిన వార్తలు ప్రచురితమయ్యాయి. అయితే వీటిలో ఏ ఒక్క వార్తను ప్రిన్సిపాల్ ఇంత వరకూ ఖండించలేదు. కదా ! తప్పులను కప్పిపుచ్చుకోవడానికి జూన్ 25 న తనకు తాను ప్రొటస్ట్ చేసుకోవడానికి 10వ తరగతిలో 90 మంది పాస్ అయితే 96 మంది పాసైనట్లు, ఏ తప్పు చేయని తప్పు ఒప్పుకొని ధైర్యశాలి అంటూ, వార్తలు రాయించుకొని ఎదురు దాడికి దిగారు. మేజర్స్ న్యూస్ వార్త కథనాలుపై ఫిర్యాదు వరకు వెళ్లారు. మేజర్ న్యూస్ వార్తలను ఖండించలేని ప్రిన్సిపాల్ గారు కొన్ని పత్రికలు కాని పత్రికలలో " తాను తప్పు చేయలేదని చెప్పుకోవడానికి తనకు తాను పొగుడు కొనేటట్లు జూలై 24 న " ఏ తప్పుకు ఒప్పుకొని ధైర్యశాలి గర్భాం ఆదర్శ పాఠశాల ముఖచిత్రాన్ని మార్చేసిన ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ" అనే ఒక వార్త, జూలై 25 న "గర్భాం పాఠశాల ఆదర్శ ఆశా కిరణం" అంటూ ఒక వార్త జూలై 29 న "ఆదర్శ పాఠశాల ఆశా కిరణం "ముఖచిత్రాన్ని మార్చేసిన ప్రిన్సిపాల్" అంటూ సేమ్ టు సేమ్ మరో వార్త ను ఇలా మూడు వార్తలను, రాయించుకున్నారు. ఈ మూడు వార్తల్లో ఒకటే సారాంశం ఉంది." తప్పులను ఒప్పుకొని ధైర్యశాలి అని, పదవ తరగతిలో 90 మంది పాస్ అయితే 96 మంది పాస్ అయినట్లు, పాఠశాల ముఖచిత్రాన్నే మార్చేసిన ప్రిన్సిపాల్ " అంటూ తనకు తాను ప్రొటెస్ట్ చేసుకున్న వార్తలే తప్ప ఆరోపణుల పై ఖండన ఎక్కడా లేదు. దీంతో ప్రిన్సిపాల్ తప్పులకు ఒప్పుకున్నట్లేనని చెప్పవలసి వస్తోందని బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై ఇన్ని ఆరోపణలు వచ్చినా ఆ ఆరోపణలు నిజమా! కాదా! తేల్చేందుకు జిల్లా అధికారులు కు తీరిక లేదు.ఈ విషయమే తమ పరిధిలో లేనట్లు వ్యవహరిస్తున్నారు. సాక్షాత్తు నియోజకవర్గ స్థాయి నుంచి విచారణ చేయండి అనిడి ఈ ఓ కు ఫోన్ కాల్ వెళ్లినా స్పందించకపోవడం శోచనీయం. మరోపక్క మండల ప్రజా ప్రతినిది ఒకరు డి ఈ ఓ కు పలుమార్లు ప్రిన్సిపాల్ పై ఫిర్యాదు చేశారు. అయినా జిల్లా విద్యాశాఖ అధికారి గాని, డిప్యూటీ విద్యాశాఖ అధికారి వారు గాని దీనిపై విచారణకు పూనుకొనే దాఖలాలు కనుచూపు మేరలో కనబడకపోవడంతో, ఏది నిజమో ఏది అబద్దమో తేల్చుకోవడానికి చివరకు ఈ సమస్యను పిర్యాదు రూపంలో లో రాష్ట్ర విద్యాశాఖామంత్రి వర్యులు నారా. లోకేష్ బాబు దృష్టికి స్వయానా తీసుకు వెళ్లేందుకు పిర్యాదు దారులు సమాయత్తం అవుతున్నారు. దీనితో పాటు లోకాయుక్త, ఉప ఆకయుక్తలో కూడా ఫిర్యాదు చేసేందుకు సమాయత్తమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. మొత్తానికి ఈ వ్యవహారం కొలిక్కి ఎప్పుడు వస్తుందోనని బాధితులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

# ఐసిడిఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జులై 7, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అనకాపల్లి మండలం, జీవీఎంసీలోని 165 అంగన్‌వాడీ కేంద్రాలకు మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కీలక వస్తువులను పంపిణీ చేశారు. పంపిణీ చేయబడిన వస్తువులు ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, కుక్కర్, కడాయి, రెండు గిన్నెలు అందజేశారు. అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ చేశారు. అలాగే, ఒక అంగన్‌వాడీ టీచర్ మరియు ఆరుగురు ఆయా పోస్టులకు ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు నాణ్యమైన వసతులు కల్పించడానికి కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పి. ప్రభావతి కూడా పాల్గొన్నారు.

## బాలురకు హాస్టల్‌లో ఉచిత ప్రవేశం




**ఆరిలోవ, జులై 7, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు పాత డైరీ ఫారం వద్ద ఇందిరా నగర్ లో ఉన్న ఆనంద మార్గ చిల్డ్రన్ హోమ్ లో పేదలు, అనాధ బాలుర ఉచిత ప్రవేశానికి హోమ్ నిర్వాహకులు అవకాశం కల్పిస్తున్నారు. ఆరేళ్ల నుంచి పదేళ్ల లోపు వయసున్న బాలురకు ఉచితంగా విద్యా వసతి భోజన సౌకర్యం సమకూరుస్తామని చిల్డ్రన్ హోమ్ ఇంచార్జ్ ఆచార్య సౌమ్యానంద అవధూత ప్రకటనలో తెలిపారు. కేవలం విశాఖ జిల్లా కే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న అర్హత కలిగిన విద్యార్థులందరికీ ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారు 8074267791,9550775518 ఫోన్‌కి సంప్రదించవలసినదిగా కోరారు.

## గాజువాక నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం



**పెద గంట్యాడ, జూలై 7, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం అభివృద్ధి తన లక్ష్యమని శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వార్డు అభివృద్ధిలో భాగముగా 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన సుమారు 3.53 కోట్ల రూపాయల విలువైన పనులకు గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు చేతుల మీదుగా నెల్లి ముక్కు శ్రీ పెంట మాంబ అమ్మవారి ఆలయం ఎదురుగా సోమవారం శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, స్థానిక కూటమి నాయకులు కె వరలక్ష్మీ, శ్రీముసిరి శ్రీనివాస రావు, పెద్దాడ సోము నాయుడు, ఉరుకూటి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్లు, మొల్లి రమణ,మొల్లి అప్పల నాయుడు, సుభాషిణి, శ్రీ పెంట మాంబ ఆలయ కమిటీ సభ్యులు గొందేసి సత్యారావు, పిట్ట కుంచారావు, పాల అప్పారావు, జె ఎ స్వామి,రమణ, అప్పల రాజు, దొమ్మేటి సోము నాయుడు, మొల్లి అప్పారావు, కాకినాడ ప్రసన్న, నామాల శ్రీకాంత్,ముద్దుర్తి శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### - సిఐటియు బైక్ ర్యాలీ



**అచ్యుతాపురం, జులై 7, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ,ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోడ్ లు చేయడాన్నితీవ్రంగా వ్యతిరేకిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జులై 9న అచ్చుతాపురం మండల కేంద్రంలో జరిగే ర్యాలీ ,సభను జయప్రదం చేయాలని, అచ్చుతాపురం నుండి ఎస్ .ఈ .జెడ్ రోడ్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము, మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా జులై 9న కార్మికుల సత్తా చాటేలా సమ్మెను జయప్రదం చేయాలని 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ హాయంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని, దేశంలో లక్షలాదిమంది కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదని, కార్మికులందరికీ కనిస వేతనాలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, దేశంలో పెద్ద ఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చెయ్యాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ వేతనాలను 600 రూపాయలు ఇవ్వలని, కార్మికులు చేసే పోరాటానికి రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు పలకడం జరిగిందని, ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ చిట్టి పైడితల్లమ్మ ముఠా సంఘం మేస్త్రి రాజాన సత్తిబాబు, ఆర్ అప్పలకొండ, రెడ్డి. చిన్నబాబు డి అప్పలనాయుడు డి రాజశేఖర్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## హిందూ ధర్మాన్ని కాపాడాలి



**అచ్చుతాపురం, జూలై 7, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మోసయ్యపేట గ్రామ శివాలయానికి విచ్చేసిన హిందూధర్మ ప్రచారానికి విచ్చేసిన విశ్వహిందూ మహా భారత్ నేషనల్ హిందూ ధర్మ ప్రచార అధ్యక్షులు డా" వేదాంత గోవిందరామణుజ చార్యులు మరియు ఓం భారత్ శక్తి పీఠం వ్యవస్థాపకులు, హిందూ మహాసభ దక్షిణ భారత్ ఆర్గనైజర్ సెక్రటరీ 12 సంస్థలకు గౌరవ అధ్యక్షులు అయిన భారతానంద మహారాజ్ గారు ఈ కార్యక్రమనికి విచ్చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొనడానికి 10 గ్రామాల నుంచి విచ్చేసిన భజన గురు స్వాములు వచ్చారు. డా" వేదాంత గోవిందరామణుజ చార్యులు మాట్లాడుతూ హిందూ ధర్మానికి కాపాడాలని యోగి ఆదిత్య నంద స్వామి ఆదేశాల మేరకు హిందూలకు ఎటువంటి అన్యాయం జరిగిన ఎటువంటి ఆపద తలెత్తిన ఒక్క ఫోను కాల్ తొ సమస్యని పరీక్షిస్తానని వివరించారు. అలాగే 12 శక్తి పీఠల భారతానంద స్వామి వారు హిందువులు అందరూ ఐక్యంగా ఉండాలని ప్రతిరోజూ భజన చెయ్యడం వలన మంచి ఆరోగ్యం వస్తుందని హిందూ ధర్మం లో అందరూ కూడా సైతన్య వంతులు అవ్వాలని ఆయన సూచించారు. విశ్వహిందూ మహాసంఘ భారత్ లో కమిటీ వేశారు అందులో అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా యల్లపు వెంకటరావు మరియు ఉపాధ్యక్షులు కోడూరు వెంకటరావు గారు ఎన్నిక అయ్యారు అలాగే బొడ్డెడ చెల్లయ్య నాయుడు గారు అనకాపల్లి సెక్రటరీ ఎన్నిక అయ్యారు, మండల అధ్యక్షులుగా శరగడం జగ్గప్పరావు,మండల ఉపాధ్యక్షులుగా యనాపు శ్రీను ఎన్నిక అయ్యారు.అలాగే మండల సెక్రటరీ గా పెంటకోట శ్రీనివాసరావు ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు లావేటీ లీలా మోహన్ రావు, జగన్నాధపురం శివ స్వామి, శరగడం శ్రీధర్, సుగ్గ సదాశిన, భిశెట్టి అప్పల నాయుడు, శరగడం రాము, కర్రి శ్రీను, మద్దాల కోదండరాముడు, గుడేపూ పోతురాజు, కర్రి సత్యనారాయణ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటాం : వివో ఏ లు



**రావికమతం, జూలై 7, మేజర్‌న్యూస్:** డిమాండ్ల సాధనకై ఈనెల 9 న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని వెలుగు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ( వివో ఏ ) లు సోమవారం వెలుగు ఏపిఎం కు సమ్మె నోటీసు ఇచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత రంగాల కార్మికుల డిమాండ్ల సాధనకై ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తాము కూడా ఒక్కరోజు సమ్మెలో పాల్గొంటామని మండల వివోఏ ల సంఘ అధ్యక్షురాలు గంజి సత్యవతి తెలిపారు. తమ విధులకు సంబంధించి కాల పరిమితి పై ఇచ్చిన జీవో ఉపసంహరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని, రాజకీయ నాయకుల వేధింపుల నుంచి కాపాడాలని గత కొంతకాలంగా తాము వివిధ రకాలుగా నిరసనలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోనందున సమ్మెలో పాల్గొంటున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి వజ్రపు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాసన్న జన్మదిన వేడుకలు

**నరసన్నపేట, జూలై 7, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పుట్టినరోజు వేడుకలు నరసన్నపేటలో ఘనంగా జరిగాయి. నరసన్నపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రాంగణం జనం తో సందడిగా మారింది. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసన్న అభిమానులు ఆయన గైర్హాజరులో ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ, భారీ కేక్ కట్ చేశారు. ఆత్మీయతతో పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు, పార్టీ జెండాలతో, పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో కార్యాలయం అలంకరించారు. 'దాసన్న'కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు వేయడంతో పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. వేడుకల అనంతరం పార్టీ శ్రేణులు నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మానవతా సేవలకూ ప్రాధాన్యం ఇచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ధర్మాన కృష్ణదాస్ ఆదర్శవంతమైన నాయకుడిగా, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే మానవతావాది అని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం ప్రజలకు నిలువెత్తు దార్శనికంగా నిలుస్తుందన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టిన కార్యకర్తలు, నేతల మంచి పనికి ఆసుపత్రి సిబ్బంది ప్రశంసించారు. చివరగా పార్టీ శ్రేణులు అన్ని మండలాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# 'సుపరిపాలన'తో రాష్ట్రం సుభిక్షం

## : సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి



**సారవకోట, జూలై 7, మేజర్‌న్యూస్:** కూటమిప్రభుత్వ పరిపాలన'తో రాష్ట్రం సుభిక్షంగా ఉందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సుపరి పాలనలో తొలి అడుగు నినాదంతో ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు ఇంటింటికీ ప్రచారాన్ని సోమవారం సారవకోట మండలం అలుదు, శివరాంపురం, గుమ్మపాడు, అక్కివలస తదితర గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యకమాన్ని స్వయంగా చేపట్టిన కత్తిరి. ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటింటికీ వెళ్లి ఆరా తీశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రచారాంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న కత్తి'రి కీ ప్రజల నుంచి సానుకూల స్పందన కన్పించింది.

# 9న పలాసలో వైఎస్సార్ సిపి విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి



**పలాస, జూలై 7, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసగించినందుకు నిరసనగా వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' అనే నినాదంతో ఈనెల 9వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన పలాసలో జరగనున్న వైఎస్సార్ సిపి విస్తృత స్థాయి సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని వైఎస్సార్ సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి.దుర్యోధనరావు కోరారు.సోమవారం పలాస రూరల్ మండలం చినంచల లో 9వ తేదీన జరగనున్న విస్తృత సాయి సమావేశం విజయవంతం చేసేందుకు,వైసిపి ముఖ్య నేతలు,కార్యకర్తలను కలిసే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి పార్టీ అధికారంలోకి రాక మునుపు అనేక హామీలు ఇచ్చిందని.. తీరా అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ తో పాటు దాదాపు 148 హామీలను తుంగలోకి తొక్కి,రాష్ట్ర ప్రజలను కూటమి సర్కార్ మోసగించిందన్నారు.గత వైఎస్సార్ సిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొన్నింటిని కూటమి సర్కార్ విస్మరించిందని,అంతేకాక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంతో వైయస్సార్సీపి శ్రేణులు క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రశ్నించిన వారిపై రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ కేసులు బనాయిస్తుందని బమ్మిడి దుర్యోధనరావు ఆరోపణ చేశారు.చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ.. బాబు షూరిటీ మోసం గ్యారంటీ పేరుతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించడానికి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న సభను వైసీపీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కాశీబుగ్గలోని కెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నారని,ఈ సభకు వైఎస్సార్ సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్,శ్రీకాకుళం పార్లమెంటరీ వైఎస్సార్ సిపి సమన్వయకర్త తమ్మినేని సీతారాం, వైఎస్ఆర్ సిపి జిల్లా పరిశీలకులు,ఎమ్మెల్సీ కుంభ రవిబాబు,రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హాజరుకానున్నారని ఆయన తెలిపారు.ఈ విస్తృతస్థాయి సమావేశానికి వైఎస్సార్ సిపి నేతలు, కార్యకర్తలు,జడ్పిటిసిలు,ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు సభ్యులు,వైఎస్సార్ సిపి లో క్రియాశీలక కార్యకర్తలు,మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బమ్మిడి దుర్యోధనరావు కోరారు.

# త్రాగునీటి సమస్యకు పరిష్కారం..

## – ట్యాంక్ నిర్మాణ పనులకు శ్రీకారం



**నరసన్నపేట, జూలై 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం లోని దేశవానిపేట వద్ద 1,50,000 వేల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ట్యాంక్ నిర్మాణానికి 53 లక్షల రూపాయలు కేటాయించారు. దేశవానిపేట శివనగర్ ప్రాంతాలకు త్రాగునీటి సమస్యను తీర్చేందుకు ఈ ట్యాంక్ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, బోయిన సతీష్, గొలివి రామారావు, కింజరాపు రామారావు మొయ్యి హరి కిషన్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, సర్పంచ్లు ,ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి విద్యార్థులను అభినందించిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్

శ్రీకాకుళం,జూలై 7, మేజర్‌న్యూస్: మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలనే జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐఐటిలో ర్యాంకులు సాధించిన పల్లా భరత్ చంద్ర, బి. రోహిత్ దత్ లను అభినందించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు ఘనంగా సన్మానించి అభినందించారు. ఐఐటిలో ఆల్ ఇండియా 21వ ర్యాంకు సాధించి ముంబాయి ఐఐటి సి.ఎస్.సీ లో సీటు సంపాదించినట్లు పల్లా భరత్ చంద్ర కలెక్టర్ కు వివరించారు. తెలంగాణ ఎంసెట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. పల్లా భరత్ చంద్ర తండ్రి పల్లా రామకృష్ణ చింతపల్లి వద్ద మెరైన్ పోలీస్ స్టేషన్, తల్లి అధికారి దమయంతి, పంచాయతీ కార్యదర్శి బెల్లమాంలో పనిచేయుచున్నారు. కలెక్టర్ సన్మానించి అభినందించారు. బాగా చదువుకొని మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. మెయిన్స్ లో ఆల్ ఇండియా 256వ ర్యాంకు సాధించిన మరో విద్యార్థి బి. రోహిత్ దత్ ను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ లు సన్మానించి అభినందించారు. గౌహుతి ఐఐటిలో సి.యస్.సి. సీటు వచ్చినట్లు కలెక్టర్ కు వివరించారు.



తండ్రి బివియస్ సాయిరాం, ప్రధానోపాధ్యాయులు, అమలపాడు, వజ్రపుకొత్తూరు మండలంలో పని చేస్తున్నట్లు చెప్పారు. తల్లి సిపిఓ లక్ష్మీ ప్రసన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, తదితరులు ఇద్దరు విద్యార్థులను అభినందించారు.

## ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించడమే చంద్రబాబు లక్ష్యం

**: రాష్ట్ర మంత్రి పార్థసారథి**



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 7, మేజర్‌న్యూస్:** ఐదేళ్ల కాలంలో నిరుద్యోగ యువతీ, యువకులకు 20లక్షల ఉద్యోగాలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని, రాష్ట్ర భవిష్యత్తుకి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అండగా ఉం డటంతో పాటు పీఎం నరేంద్ర మోడి ఆశీస్సులు ఏపీ రాష్ట్రంపై పుష్కలంగా లభిస్తుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం మాడుగుల టీటీడీ కళ్యాణమండపంలో జరిగిన డీసీసీబీ రుణాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నా రాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో మంత్రి కొలుసు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని పది లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయేలా విధ్వంస పాలన చేసిందని యద్దేవ చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ రాష్ట్ర%శీ% అప్పులుపాలవ్వడానికి గల కారణాలు తెలుసుకోవడానికి సీఎం చంద్రబాబుకి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రమాణ స్వీకారం చేసే సమయానికి పది లక్షల కోట్లు అప్పుల్లో ఉన్న, దాన్ని అధిగమించే విధంగా రాష్ట్రానికి పెట్టుబడి సంస్థలను రప్పించి. అతలకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని అన్నారు. మా ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా తల్లికి వందన పథకం ద్వార ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి అందరికీ సంబంధించి నగదు తల్లుల ఖాతాల్లో జమ అయ్యిందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విదంగా, దేశంలో ఉన్న అన్ని సంస్థలను ఏపీ రాష్ట్రానికి తీసుకొని వస్తున్నారని అన్నారు. రిలయన్స్ సంస్థ వారు ఏపీలో 65కోట్లు పెట్టుబడికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం 21 రోజుల్లో వ్యవసాయ రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన నగదు అందిస్తామని నమ్మ బలికితే దాన్ని కూడా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతులకు బాకాయి ఉన్న 1635కోట్లు చెల్లించారని అన్నారు. పోగాకు రైతులకు కూడా న్యాయం చేశారని అన్నారు. భవిష్యత్తులో ఏపీ రాష్ట్రంలో నిరుద్యోగులు పొట్ట చేత్తోపట్టుకొని వలస పోకుండా ఉండాలంటే మన రాష్ట్రంలో పారిశ్రామికంగా, పర్యాటకం కింద అభివృద్ధి చెందితేనే యువతకు ఉన్నచో టనే ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు ఏసుదాసు, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి వి.వి.రమణ, నియోజకవర్గం ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ శాఖ బి మోహన్ రావు, జిల్లా గృహనిర్మాణ శాఖ పథక సంచాలకులు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు అద్దెపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, సీఈవో డీవిఎస్ వర్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

## 9న టెక్కలిలో సీజీఆర్ఎఫ్ సమావేశం

**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** ఏపీఈపీడీసీఎల్ శ్రీకాకుళం సర్కిల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సదస్సును టెక్కలి లో బుధవారం నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంత జడ్జి బి సత్యనారాయణ పేర్కొన్నారు. టెక్కలి సెక్షన్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే మీటింగ్ లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను ఛైర్ పర్సన్, సీజీఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అదేవిధంగా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయానికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈసదస్సులో ఛైర్ పర్సన్ బి సత్యనారాయణతో పాటు సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు బి సులేఖరాణి, ఎస్ సుబ్బారావు, ఎన్ మురళీకృష్ణ పాల్గొంటారు.

## కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం..



**గాజువాక, జూలై 7, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచార కార్యక్రమం సోమవారం ఉదయం గవర వీధిలో క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి మరియు అందుతున్న సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బూత్ కన్వీనర్ కనక సత్యం, మల్ల రాము,బొడ్డేటి దేముడు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ

**కశింకోట, జూలై 7, మేజర్‌న్యూస్:** కశింకోట మండలం జడ్పీటిసి సభ్యుడు తంతులూరి శ్రీధర్ రాజు పుట్టినరోజు సందర్భంగా మండలం లోని తేగాడ సర్పంచ్ నీటి పల్లి దివాకర్ ఆధ్వర్యంలో కొక్కిరా పల్లి వద్ద గల అనాథాశ్రమంలో సోమ వారం మధ్యాహ్నం అనాథ పిల్లలకు భోజనాలు ఏర్పాటుచేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కేకు కట్ చేసి అనాథ పిల్లలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, జిల్లా వైసీపీ నాయకులు మలసాల కుమార్ రాజా, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒక నిరుపేద కుటుంబానికి పల్లా అండ



**గాజువాక, జూలై 7, మేజర్‌న్యూస్:** గ్రేటర్ గాజువాక జోన్ 65వ వార్డులో వాంబే కాలనీ బ్లాక్ నెంబర్ 13 లో కొన్ని రోజులు క్రితం కిల్లాడి కొండలరావు అకాల మరణం చెందారు. ఆయనకి చంటి పిల్లలు ఇద్దరు ఉండడంతో చనిపోయిన రోజు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఫోన్లో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. సోమవారం జరగబోయే కార్యక్రమానికి 10,000 / సాయంగా మాతో పంపడం జరిగింది. కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ, తర్వాత పిల్లల్ని కుటుంబాన్ని కలుస్తానని చెప్పి భరోసా ఇవ్వటం జరిగింది. గోమాడ వాసు 66వార్డ్ అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు, పెంటకోట పవన్, శ్రీను, అర్జున్, కుటుంబ సభ్యులను కలిసి భరోసా ఇచ్చారు.

## కాలుష్య నియంత్రణ జోనల్ అధికారికి క్రబ్స్ కార్మికులు వినతి

**క్రబ్స్ కంపెనీ తెరవండి - మా కుటుంబాలను ఆదుకోండి**

**కశింకోట, జూలై 7, మేజర్‌న్యూస్:** మండలంలోని తేగాడ క్రేబ్స్ బయో కెమికల్ కంపెనీని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఆపివేసిన సంగతి తెలిసిందే.గత కొన్ని నెలల నుండి తెగాడ లోని క్రెబ్స్ కంపెనీ మూసి వేయడంతో ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఈ కంపెనీ పై ఆధారపడిన ఉద్యోగుల కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయి. ఇంత వరకు కంపెనీ తెరుస్తారు ఉద్యోగాలు చేసుకోవచ్చు అనే భ్రమలో ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ తెరవకపోవడంతో సోమవారం విశాఖపట్నంలో గల పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ కార్యాలయం వద్ద క్రెబ్స్ ఉద్యోగులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. కంపెనీ తెరవాలని, వందలాది కుటుంబాలను ఆదుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను కోరారు. అనంతరం జోనల్ అధికారి సుదర్శనరావుకు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఏవి అప్పారావు, కన్నబాబు, అద్దె పల్లి బాబురావు, నూక నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ (ఆయుష్మాన్, సుఖీభవ) సేవా కార్యక్రమాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకుల రామకృష్ణ**



**నర్సీపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నర్సీపట్నం ఆయుష్మాన్, సుఖీభవ క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఎరుకుల రామకృష్ణ హాజరయ్యారు. ఆయుష్మాన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త వీధిలోని రామాలయానికి భక్తులు సేద తీరేందుకు వీలుగా రెండు సిమెంట్ బెంచీలు అందించారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముగ్గురు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు అందజేశారు. మానసిక వికలాంగులకు సహాయం అందజేశారు. సుఖీభవ క్లబ్ ఆధ్వర్యంలో బలిఘట్టం గోశాలకు రాతి గరుడ స్తంభం అందజేశారు. నిత్యాన్నదానానికి బియ్యం బస్తాలు అందించారు. మెరిట్ స్టూడెంట్ లకు, మానసిక వికలాంగులకు సహాయం అందించారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకల రామకృష్ణ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో క్లబ్బు సేవా కార్యక్రమాలు చాలా చక్కగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. హైదరాబాదులో ఒక్కొక్కరు కోటి రూపాయలు చొప్పున రూ. 100 కోట్ల రూపాయలు సేవా కార్యక్రమాలకు డిపాజిట్ చేశారన్నారు. దానిపై వచ్చే వడ్డీతో సివిల్స్ రాసేవారికి సహాయం చేయడానికి నిర్ణయించుకున్నామన్నారు. కాళేశ్వరంలో సంస్థ తరపున రూ. 50 లక్షల రూపాయల ఖర్చుతో లక్ష మందికి అన్నదానం చేశామన్నారు. అంతేకాక ఈ ఏడాది సరిహద్దుల్లో మనకోసం పోరాడుతున్న సైనికుల నిధికి రూ. కోటి విరాళం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఏ అవసరం ఉన్నా క్లబ్ తరఫున తనకు ఫోన్ చేయాలని తప్పకుండా సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. శాశ్వతంగా ఉండే ఒక కార్యక్రమాన్ని నర్సీపట్నం క్లబ్ తరఫున చేయాలని ఆయన ఆకాంక్షించారు. నర్సీపట్నం ఆయుష్మాన్ క్లబ్ అధ్యక్షుడు కేతవరపు అయ్యప్ప మాట్లాడుతూ, ఆదివారం క్లబ్ తరపున రూ 50 వేలు ఖర్చుతో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

# జూలై 9 దేశవ్యాప్తంగా వామపక్షాలు సంపూర్ణ మద్దతు...



**శ్రీకాకుళం, జూలై 7, మేజర్‌న్యూస్:** జులై 9 దేశవ్యాప్త సమ్మెకు వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.ప్రకాష్, సిపిఐ %మీా% లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ క్రాంతి భవనంలో జరిగిన సమావేశంలో సోమవారం వారు మాట్లాడారు. 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో 4 లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలో తెచ్చిన సవరణలను రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపివేయాలని, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరింది. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పనిగంటలు ఉపసంహరించుకోవాలని, రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలుతో పనిచేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండు చేసింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, కౌలురైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతోపాటు నూతన కౌలుచట్టం చేయాలని కోరింది. ఉపాధిహామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 చెల్లించడంతోపాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని సమావేశం తీర్మానించింది. విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటితరంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని కోరింది. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని డిమాండు చేసింది. మత్స్యకార్మికులందరికీ వేట నిషేధభృతి చెల్లించాలని కోరింది 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొత్స సంతోష్ పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే



**మెలియాపుట్టి, జులై 7, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మెలియాపుట్టి మండలంలోని ముక్తాపురం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధిని వివరించారు. అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభు త్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే ధైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, టిడిపి నాయకులు ,తదితరులు ఉన్నారు.

## పశుగ్రాసాల సాగుపై దృష్టి సారించండి




**మెలియాపుట్టి, జులై 7, మేజర్‌న్యూస్:**పాడి పశువులు పెంచే రైతులు భూమి లో కనీసం 10 వ వంతు పశుగ్రాసాల సాగు కొరకు కేటాయించాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు కోరారు. మెలియాపుట్టి మండలంలో గోకర్ణ పురం గ్రామంలో జరుగుతున్న పశుగ్రాస వారోత్సవాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతు తప్పనిసరిగా పశుగ్రాసాల సాగు వైపు దృష్టి సారించాలని, తద్వారా దాణా ఖర్చు తగ్గించుకొని లాభసాటిగా పాడి పరిశ్రమ ఉండేటట్లు చూసుకోవాలన్నారు. పశుగ్రాసాల వినియోగం వలన 70 శాతం దాణా ఖర్చు తగ్గుతుందని చెప్పారు. పచ్చిమేత పాడి పశువులకు మేపడం వలన పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు.ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూలై 7వ తారీకు నుండి 14 వ తారీకు వరకు పశుగ్రాస వారోత్సవాలు రాష్ట్రమంతటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశు వైద్యాధికారులు రోజుకు ఒక గ్రామం తిరిగి పశుగ్రాస వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. పాడి రైతులందరూ పశుగ్రాసాల సాగు వైపు దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోప్పిలి ఇంచార్జ్ పశు వైద్యాధికారిని డాక్టర్ కే మౌనిక ,వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ రాస , పశు వైద్య సిబ్బంది రాద,డిల్లేశ్వరరావు, వెంకట్రావు, ఢిల్లీ, మణమ్మ,మరియు పాడి రైతు బొడ్డపాటి జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం గ్రామస్తులు బీజేపీలో చేరిక

### సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించిన బీజేపీ అధ్యక్షులు సిరిపురం







**కొత్తూరు, జులై 7, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మదనాపురం గ్రామానికి చెందిన పలువురు సోమ వారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరందరూ శ్రీకాకుళం బీజేపీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు సమక్షంలో మదనాపురం, సోమరాజపురం గ్రామానికి చెందిన నేతలు కొంచాడ ఇల్లం నాయుడు ,రౌతు గణపతి , గేదెల తేజేశ్వరరావు, గెల్లంకి సూర్యనారాయణ,వారి అనుచరులకు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు స్వగ్రామం లో ఈ చేరికలు కావడం గమనార్హం.బీజేపీ లో చేరిన నేతలందరు వైసీపీ పార్టీలో కొనసాగుతుండేవారు. మొదట్లో వీరు దేశం పార్టీలో చేరాలని భావించినట్లు తెలిసింది. స్థానిక మండల రాజకీయ పరిస్థితిబట్టి బీజేపీ చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జాన్ కటారీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అభినందించిన ఎమ్మార్పీఎస్



**సవరకోట, జూలై 7, మేజర్‌న్యూస్:** సార్వకోట ఎస్సీ వీధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగజీవన్ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర కన్వీనర్ టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎల్తేజేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు బచ్చల పృధ్వి, జిల్లా నాయకులు హరీష్, జనసేన నియోజకవర్గ నాయకులు బలగ ప్రవీణ్ కుమార్, బగ్గు సునీల్, మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు చల్ల ఆనందరావు, సర్పంచ్ శంకర్ బాబు, మాజీ ఎంపీటీసీ కోన వెంకటేష్, టిడిపి నాయకులు సురవరపు తిరుపతిరావు, వెటర్నరీ ఏడి మంద లోకనాథం, మందు సూర్యారావు ఆ సంతోషం మండల స్థాయి జనసేన నాయకులు మంద సూర్యనారాయణ, సంతోష్, టిడిపి నాయకులు పక్క ఉమామహేశ్వరరావు మరియు స్థానిక ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమసమాజం చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తాను

### పాలకవర్గ సభ్యుడు వైవిఎస్ జగన్నాథరావు



**అక్కయ్యపాలెం, జూలై 7, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు, కేంద్ర గవర సంఘం సీనియర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వైవిఎస్ జగన్నాథ రావు ప్రేమ సమాజం పాలకవర్గం సభ్యులు గా ఎన్నికైన సందర్భంగా 72 సంఘాల ప్రతినిధులు ఘణంగా సత్కరించారు. న్యూకాలనీ లోని గవర కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర గవర సంఘం అధ్యక్షుడు బుద్ద శివాజీ తో పాటు,వివిధ సంఘాల కార్యవర్గం జగన్నాథ రావు ను సత్కరించింది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ప్రేమ సమాజం అభివృద్ధి కోసం జగన్నాథ రావు కృషి చేయాలన్నారు . జగన్నాథరావు మాట్లాడుతూ ప్రేమసమాజం లోని చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం శాయ శక్తులా ప్రయత్నిస్తానన్నారు.గౌరీ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి శరగడం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవరంలో తొలి అడుగు కార్యక్రమం



**వి మాడుగుల, జూలై 7, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో సత్యవరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు ప్రార్ధసారథి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాడుగుల నియోజవర్గ అబ్జర్వేర్ ఏసుబాబు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు మాడుగుల మాజీ ఎంపీపీ పుప్పాల రమేష్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దెపల్లి జగ్గారావు ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు. క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ నందారావు సన్యాసిరావు సత్యవరం సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు సూర్యనారాయణ ఉప సర్పంచ్ పెంటయ్య మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బాబ్జి సత్తిబాబు ఎంపీటీసీ ఎంపీటీసీ కాశి బాబు మరవాడ ఈశ్వరరావు మై చర్ల సన్యాసినా నాయుడు మండలంలో సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు కార్యక్రమంలో మంత్రివర్యులు పార్ధసారథి మాట్లాడుతూ ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలు 70% నెరవేర్చమని బాబు షూరిటీ భవిష్యత్తుగారింటి ఎలక్షన్ ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అన్ని నెరవేరుస్తున్నామని తల్లికి వందనం ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు ఇచ్చామని అన్నా క్యాంటీన్ ఓపెన్ చేసామని ఆగస్టు 15 కల్లా మహిళలకు ఉచిత బస్సు సర్వీసు ఇస్తామని అన్నారు అన్నదాత సుఖీభవ రైతులందరూ ఈ నెల డబ్బులు వేస్తామని అన్నారు అదేవిధంగా వచ్చిన మొదటి రోజే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తో పాటు రెండు నెలలు కలిపి పెన్షన్ ఇచ్చామన్నారు అదేవిధంగా దీపం పథకం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉచిత గుండె వ్యాధుల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**రావికమతం, జూలై 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం తన కార్యాలయంలో ఈనెల 9 బుధవారం నిర్వహించనున్న ఉచిత గుండె వ్యాధుల శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలని స్టార్ వన్ లోన్స్ ఎండి పులగాయల గోవింద కోరారు. పొట్టి దొర పాలెనికి చెందిన వి.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖ ఎన్ఆర్ఐ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ ఈ శిబిరానికి తరలివస్తున్నారని అని తెలిపారు. 55 సంవత్సరాలు దాటిన వారికి గుండె పనితనానికి సంబంధించి 2000 రూపాయల విలువైన టుడి ఈకో పరీక్ష ఉచితంగా చేస్తారన్నారు . ఈ పరీక్ష వలన గుండె పనితీరు తెలుస్తుందని గుండె సంబంధిత వ్యాధులు ఉన్నయెడల గుర్తిస్తుందని తెలిపారు. రావికమతముతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## గుడ్డిపలో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



**రావికమతం, జూలై 7, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప పంచాయతీ శివారు కొత్తూరు పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదవ రితంగా ఉన్నాయని కొత్తూరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుడ్డిప నుంచి కొత్తూరు వరకు వేసిన విద్యుత్ లైన్ స్తంభాలు పక్కకు ఒరిగిపోయి చేతికి అందే ఎత్తులో తీగలు వేలాడుతున్నాయని ప్రజలు భయాందోళన వ్యక్తం చేశారు. ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను సవరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని గల్లా నాని తదితరులు ఆగ్రహం చేశారు. ఉన్నతాధికారులు పట్టించుకోని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను సవరించాలని కోరుతున్నారు.

## తెలుగు సీరియల్స్‌లో ఇళ్ల రంగులతో..

### ఏషియన్ పెయింట్స్ 'ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ' ప్రత్యేక కలర్ షేడ్ గైడ్

**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ప్రజల దైనందిన జీవన శైలిలో టెలివిజన్ సీరియల్స్ ఒక భాగం. ఇవి సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. నూతన జీవన విధానానికి దారి చూపుతున్నాయి. దీనిని గుర్తించిన ఏషియన్ పెయింట్స్ ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ పేరుతో ఒక విభిన్నమైన కలర్ షేడ్ గైడ్‌ను ప్రారంభించింది. ఈ గైడ్ ప్రజల ఆదరణ పొందిన తెలుగు సీరియల్స్‌లో కనిపించే ఇంటి రంగుల ఆధారంగా రూపొందించారు. 80 ఏళ్లుగా భారతీయుల ఇళ్ల అందాన్ని పెంపొందిస్తూ వస్తున్న ఏషియన్ పెయింట్స్ ఈ గృహశోభ ద్వారా తెరపై కనిపించే ఇళ్ల వాస్తవిక రంగులను ప్రతి ఇంటిలోకి తీసుకొస్తుంది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ గైడ్ వినోదాన్ని, ఇంటి అలంకరణను ప్రతి ఇంటికి సరికొత్త శోభను తీసుకొస్తుంది. ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ అనేది ఎంతో కష్టపడి రూపొందించిన ప్రత్యేక రంగుల గైడ్. ఇది రాష్ట్రంలో అత్యధికంగా వీక్షించబడే తెలుగు టీవీ సీరియల్స్ సెట్ల నుంచి, వాటిలో ప్రధాన పాత్రధారులైన ఆదరణ పొందిన మహిళల నుంచి ప్రేరణ పొందింది. స్టార్ మా నెట్ వర్క్ కార్తీకదీపం 2లో దీపా, గుండె నిండ గుడి గంటలలో మీనా, ఇంటింటి రామాయణంలో అవని వంటి ప్రముఖ పాత్రల ఆధారంగా రూపొందించిన ఈ గైడ్ నేటి ట్రెండింగ్ కలర్ ప్యాలెట్లను సులభంగా అనుభవించగలిగేలా అందిస్తోంది.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**పాయకరావుపేట, జూలై 7, మేజర్‌న్యూస్:** పాయకరావుపేటలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గంపల చినరాజు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వై జంక్షన్ నుండి చిత్ర మందిర్ థియేటర్ వరకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్,జనసేన నాయకుడు తోట నాగేష్,ఇన్స్పెక్టర్ జీ.అప్పన్న హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన నేతని కొనియాడారు.మాదిగ జాతి నిబద్ధత,ఆత్మగౌరవం,ఉద్యమానికి ప్రతీక మందకృష్ణ అని మాదిగల చరిత్రను తిరగరాసిన మార్గదర్శి అని చెప్పారు.ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గంపల చినరాజును కార్యకర్తలు అభినందించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన్న అప్పారావు, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి వాసపల్లి వెంకట్రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకినాడ కనకేశ్వరరావు, దొక్కా అజయ్ బాబు,సలికే గోవిందు, ఆరుగుల రమేష్,ఆరుగుల కొండబాబు,గంపల సుబ్బారావు,సలికే చిన వెంకటరమణ,మంజులూరి దుర్గాప్రసాద్,గంపల బాబురావు,గంపల రాంబాబు,గాలంకి ఆనంద్ ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రసాయనాలు వద్దు ప్రకృతి సేద్యమే ముద్దు : కొత్తపల్లి రైతులు

**వి మాడుగుల, జూలై 7, మేజర్‌న్యూస్:** ఈరోజు మాడుగుల మండలంలో 100% ప్రకృతి వ్యవసాయ గ్రామంగా జాలంపల్లి పంచాయితీలో కొత్తపల్లి అనే గ్రామాన్ని తీసుకున్నారు ఆ దిశగా అడుగులు వేస్తూ ప్రకృతి వ్యవసాయా ని ముందుకు తీసుకు వెళ్తున్నారు. 2 నెలల క్రితం గ్రామంలో ఉన్న రైతులు అందరూ కలిసి సామూహికంగా ఘన జీవమృతం తయారు చేశారు, అలాగే పి ఎం డి ఎస్ విత్తనాలు సమకూర్చుకొని అందరి పొలాలలో వేసుకున్నారు, అదేవిధంగా నిన్న సామూహికంగా ఖరీఫ్ కావలసిన కషాయాలు తయారు చేసుకున్నారు. అదేవిధంగా ఈరోజు అందరూ కూడా సామూహికంగా వరి విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి విత్తనాలు వేసుకోవడం జరిగింది. ఎది ఏమైనా మేము రసాయనాలు వాడకుండా మా చుట్టుపక్కల దొరికే వనరులతో దేశి ఆవు పెడ, మూత్రం మాత్రమే వాడి మేము పంటలు పండిస్తామని రైతులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎం టి దేవి , యూనిట్ ఇంచార్జ్ నాగేశ్వరరావు , చిరంజీవి నాయుడు , ఐ సి ఆర్ పి లు లక్ష్మణరావు, సన్యాసిరావు, అప్పారావు, వరలక్ష్మి, రమణమ్మ, శ్రీదేవి, గ్రామ పెద్దలు , రైతులు పాల్గొనడం జరిగింది.

## వైయస్సార్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**అరకులోయ, జూలై 7, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయినట్లు అరకులోయ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడుతూ మహానేత స్వర్గీయ వైయస్సార్ జయంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని అరకులోయ నడిబొడ్డున గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తామని ఆయన చెప్పారు. సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల అనంతరం స్థానిక టిటిడి ఫంక్షన్ హాల్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ హాజరవుతున్నారన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలోని జెడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు,ఎంపీటీసీలు, పంచాయితీ సర్పంచులు, నియోజకవర్గ,మండల స్థాయి వివిధ పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు,దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులందరూ జయంతి వేడుకలలో, సమావేశంలో విధిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం కోరారు.

## దళిత విద్యార్థి కావడంతో ప్రవేశాన్ని నిరాకరించిన ప్రైవేటు పాఠశాల

**అచ్యుతాపురం, జూలై 7, మేజర్‌న్యూస్:** మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామం లో ఉన్న డావెన్సీ ఇంటర్నేషనల్ పాఠశాల ఒకటో తరగతి ప్రవేశం పొందిన పరిపాలన ఎస్సీ కాలనీకి చెందిన గాలి జస్విన్ విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటో తరగతిలో సీటు పొందాడు. ఇంటర్నేషనల్ స్కూల్లో సీటు వచ్చిందని ఆస్తో తల్లిదండ్రులు పాఠశాల లో సంప్రదిస్తే సీటు నిరాకరించారు. మునగ పాక ఎంఈఓ



అనకాపల్లి డిఇఓ చివరకు కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేసిన దళిత బాలుడికి ప్రవేశం కల్పించడానికి పాఠశాల యాజమాన్యం నిరాకరించింది. దళితులం కావడం వల్లే గొప్ప పాఠశాలలో తమకు చదివించుకునే అవకాశం కల్పించలేదని బాలుడ తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయల చుట్టూ తిరిగిన ఈ సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. నీకు నచ్చిన చోట చెప్పుకోవాలని ఫ్రీ గా సీట్ ఇచ్చే పరిస్థితి తమ పాఠశాలలో లేదని పాఠశాల నిర్వాహకులు అవమానిస్తూ గేటు బయటకు పంపేశారని తల్లిదండ్రులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విద్యాహక్కు చట్టాన్ని అమలకి నిరాకరించినచట్ సీట్లు కేటాయించగా వీరిలో కేవలం నలుగురికి మాత్రమే ప్రవేశం కల్పించి మిగిలిన 11 మందికి నిరాకరించినట్లు మునగపాక ఎంఈఓ తెలిపారు.

# అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి అర్జీలను పరిష్కరించాలి

### - పి జిఆర్.ఎస్.కు 370 అర్జీలు: కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 7, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలకు అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయి పర్యటన చేసి అర్జీలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె ఆర్ ఆర్ సీ పత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్జిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు ఏ అధికారి లాగిన్ లో ఉంటే ఆ అధికారే నేరుగా క్షేత్ర స్థాయి పర్యటన చేసి అర్జీలు పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన



అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్జిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 370 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పథక సంచాల కులు శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పంచాయితీ అధికారి ఈ.సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రేపటి కార్మిక సమ్మెను జయప్రదం చేయండి




**అరకులోయ, జూలై 7, మేజర్‌న్యూస్:** ఈనెల 9వ తేదీ బుధవారం దేశవ్యాప్తంగా జరిగే జాతీయ సార్వత్రిక కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు, మండలశాఖ సిఐటియు నాయకులు భగత్ రాం,కొర్రా. మగ్గన్న,కిల్లో.జగన్నాథం కోరారు.జాతీయ కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామాల్లో, వారపు సంతల్లో,మండల కేంద్రాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు జిల్లా,మండల స్థాయి నాయకులు కార్మికులతో కలిసి అరకులోయలో సోమవారం మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,రాజకీయ వేధింపులు ఆపాలని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, బకాయి ఉన్న క్లెయిమ్స్ అన్నింటిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను కష్టనష్టాలకు గురి చేయడానికి గాను నాలుగు లేబర్ కోడ్లను తెరపైకి తీసుకువచ్చిందని,ఈ లేబర్ కోడ్స్ కారణంగా కార్మికులు అనేక విధాలుగా కష్టాలకు గురయ్యే అవకాశం ఉందని వారు వాపోయారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కొత్త చట్టాలను అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని వారు మండిపడ్డారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తరచూ కార్మికులు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని వారు విచారం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనంగా కార్మిక లోకం సంఘటితమై ఉద్యమ బాట పట్టిందని ఉమామ హేశ్వర రావు,మగ్గన్న,భగత్ రాం, జగన్నాథం తెలిపారు. కార్మికులు ఐక్యమై చేపడుతున్న సమ్మెకు కాఫీ రైతు జాతీయ సంఘం సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం నాయకుడు గెమ్మెల. చిన్నబాబు ప్రకటించారు.

## మెగా పేరెంట్స్ డే ను విజయవంతం చేయాలి

### : ఎంఈఓ త్రినాధరావు

**అరకులోయ, జూలై 7, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రుల దినోత్సవంను విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు కోరారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో ఆయన సోమవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పారదర్శకత, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ డే ను నిర్వహించాలని నిర్ణయించి దన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 10వ తేదీ గురువారం



153 విద్యాసంస్థల్లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.మండలంలో వేలాదిమంది విద్యార్థినీ, విద్యార్థులతో మెగా పిటిఎం నిర్వహణకు ప్రభుత్వం పాఠశాలలకు నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు.మండల పరిధిలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు,ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈమెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలను సుందరంగా అలంకరించి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గిరిజన నాయకులు, విద్యా కమిటీ ప్రతినిధులు,గ్రామ పెద్దలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పండుగ వాతావరణంలో మెగా తల్లిదండ్రులదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని విద్యాసంస్థల నిర్వాహకులకు సూచించినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన స్పష్టమైన మార్గదర్శకాలు పరిగణలోకి తీసుకొని ప్రతి విద్యాసంస్థలో కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశం నిర్దిష్ట పద్ధతిలో నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు పేర్కొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో తీవ్ర నిర్లక్ష్యం




**అచ్చుతాపురం, జులై 7, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోని చోడపల్లి అంగన్‌వాడి టీచర్ కొన్ని నెలల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు అప్పటినుంచి అంగన్వాడీ కేంద్రంలో పరిస్థితి దయనీయంగా మారిందనీ. తీవ్ర వేడి మధ్య చిన్నారులు కాలిపోతున్నారు. గదిలో ఫ్యాన్ తిరగడం లేదు! వేడి తాళలేక చిన్నారులు అల్లాడిపోతున్నారు. "పిల్లల ఆరోగ్యం పట్టించుకోని ప్రభుత్వం ఎందుకు అంటూ నిలదీస్తున్నారు. ఇక అధికారుల ధోరణి అయితే మరీ దారుణం. స్థానికులు చెబుతున్నారు: "మాకు నచ్చినప్పుడు వస్తాం, కాలి ఉన్నప్పుడు వస్తాం,మేము మా గ్రామ సెంటర్లు పనులు ఉన్నాయి" అని అంటున్నారు. ఇది ఏ విధమైన బాధ్యతా ఉన్న ప్రవర్తనకాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాన్ లేని గదుల్లో చిన్నారులను కూర్చోబెట్టి మరీ శిక్షిస్తారా అని నిలదీస్తున్నారు. పట్టించుకునే నాధుడే లేడన్న భావన బలపడుతోంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## క్షణికావేశంతో ఆత్మహత్య యత్నం

### - తల్లి బిడ్డ మృతి



**కొయ్యూరు, జూలై 7, మేజర్‌న్యూస్:** క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకోవడమే కాకుండా పసి పిల్లలను బలి చేయడం అమానుశత్వం. రావణాపల్లి గ్రామానికి చెందిన లువ్వాబాల మౌనిక(29) అనే వివాహిత, భర్త సతీష్ తో కుటుంబ కలహాలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడింది. కుమార్తె లాస్య శ్రీ(6) తో కలిసి ఆదివారం సాయంత్రం చీర, దోమతెరలు





కూతురుతో కలిపి ఒళ్లంతా చుట్టుకొని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు తల్లీ, బిడ్డలను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లాస్య శ్రీ మృతి చెందింది. తీవ్ర గాయాలైన మౌనికను కేజీహెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ మౌనిక కేజీహెచ్ లో మరణించింది. కొయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి ,విచారణ చేపట్టారు.

## బైక్ అదుపుతప్పి బోల్తా యువకుడు తీవ్ర గాయాలు

**రావికమతం, జూలై 7, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట గజాలు కట్టు సమీపంలో సోమవారం రాత్రి బైక్ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో రావికమతం మండలం టి. అర్జాపురం గ్రామానికి చెందిన ఆరి వెంకటేష్ 28 తీవ్రంగా గాయపడ్డారు. నర్సీపట్నం లో వ్యాపారం ముగించుకుని ఇంటికి బైక్ పై చేరుకునే క్రమములో గజాలు కట్టువద్ద బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో వెంకటేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకోన్న కొత్తకోట ఎస్సై ఎం శ్రీనివాస్ హుటాహుటిన సంఘటన స్థలం చేరుకున్నారు. తీవ్ర గాయాలతో ఉన్న వెంకటేష్ ను తన వాహనంలో కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్ లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# గిరి ప్రదక్షిణ భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పన

### -నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, జూలై 7, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో జులై 9వ తేదీన జరుగబోయే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన సింహాచలం తొలి పావంచ, అడవివరం, పైనాపిల్ కాలనీ, హనుమంతు వాక జంక్షన్, తెన్నేటి పార్క్ జంక్షన్ , లుంబిని పార్కు, వెంకోజి పాలెం, కైలాసపురం రోడ్డు, మాధవధార, మారియట్ హోటల్ రోడ్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ అధికారులతో కలసి పర్యటించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జూలై 9వ తేదీన నిర్వహించే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణకు లక్షలాదిమంది భక్తులు 32 కిలోమీటర్లు గిరి ప్రదక్షణలో పాల్గొంటారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు మేయర్ తెలిపారు. తొలి పావంచ వద్ద భక్తుల దర్శనార్థం బారికేడ్లను పరిశీలించారు. అడివివరం రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించి రోడ్డు ప్రక్కన నీటి నిల్వలు లేకుండా చూడాలని, భక్తులు నడిచే మార్గంలో వ్యర్థాలు చిన్నచిన్న రాళ్లు పిక్కలు లేకుండా చూడాలని, పైనాపిల్ కాలనీ బి ఆర్ టి ఎస్ రోడ్డులో విద్యుత్ స్తంభాల వద్ద ఎలక్ట్రికల్ పైప్ లైన్ లు అస్తవ్యస్తంగా ఉన్నందున వాటిని వెంటనే సరి చేయాలని, హనుమంతవాక పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు, లుంబిని పార్కు బీచ్ పరిసరాలలో మరుగుదొడ్లు, స్ స్నానపు గదులు తాగునీటి సౌకర్యం ఏర్పాటులను పరిశీలించి మైక్ అనౌన్స్మెంట్లను కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. లుంబిని పార్క్ బుద్ధుని ఫౌంటెన్ లో నీటిని వెంటనే మార్చాలన్నారు. వెంకోజిపాలెం పరిసర ప్రాంతాలలో తాగునీటి పాయింట్లను పరిశీలించి, భక్తుల రోడ్డు క్రాసింగ్ లో ఇబ్బందులు కలుగకుండా ప్రతిష్టమైన బార్కేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. కైలాసపురం రోడ్డులో విద్యుత్ దీపాల ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. మాధవధార నుండి మారియట్ హోటల్ వరకు రోడ్డు మరమ్మత్తులు పనులు చేపట్టినందున ఆ ప్రాంతంలో చిన్నచిన్న రాళ్ల పిక్కలు ఉన్నందున భక్తులు నడిచే మార్గంలో కాళ్లకు రాళ్లపిక్కలు గుచ్చుకుంటాయని వాటిని వెంటనే శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. గిరి ప్రదక్షిణలు భక్తుడు కొరకు జీవీఎంసీ ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టమైన చర్య చేపట్టాలని అధికారులను మేయర్ ఆదేశించారు. అలాగే నగరంలో ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులు తోపాటు భక్తులకు ప్రసాదాలు అందించే స్వచ్ఛంద సంస్థలు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించరాదని, ప్రత్యామ్నాయ వస్తువులలోనే ప్రసాద వితరణ జరపాలని, భక్తులు కూడా ప్లాస్టిక్ రహిత విశాఖ నగరానికి సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. అన్ని డిపార్ట్మెంట్ల వారు సమన్యముతో గిరి ప్రదర్శనలో పాల్గొనే భక్తులకు సహకరించి గిరి ప్రదర్శన విజయవంతం అయ్యేలా చూడాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ పల్లమరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు, కనకమాలక్ష్మి, శివప్రసాద్ , బి.రాము, బి . హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, సంపత్ కుమార్, కే. శ్రీనివాసరావు, కృష్ణారావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు ,సహాయ వైద్యాధికారులు ,తదితరులు పాల్గొన్నారు.




## రహదారుల అభివృద్ధికి న్యాయవాదులు ప్రజా ప్రయోజన వాజ్యం వేయడం ఆహ్వానించదగినదే

### : ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు



**రావికమతం, జూలై 7, మేజర్‌న్యూస్:** రహదారుల మరమ్మత్తులు జాప్యం పై ప్రజా ప్రయోజన వాజ్యన్నీ ఆహ్వానిస్తున్నామని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు సోమవారం నేటి దినపత్రిక సూర్యకు తెలిపారు. చోడవరం కు చెందిన కాంగ్రేగుల డేవిడ్ తదితర న్యాయవాదులు భీమునిపట్నం - నర్సీపట్నం, చోడవరం- వెంకన్నపాలెం తదితర రహదారులు మరమ్మత్తులు లో జాప్యం పై ఆరుగురు అధికారులు పై ప్రజా ప్రయోజన వాజ్యం వేసిన విషయం తెలిసిందే.. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తాను అధికారం చేపట్టిన నాటి నుంచి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు దీనిలో భాగంగా పనులలో జాప్యం అవుతున్న విషయం వాస్తవమే అన్నారు. ప్రజాస్వామ్యంలో మూడవ పిల్లర్ అయినా న్యాయ వ్యవస్థ కూడ రహదారుల అభివృద్ధికి ముందుకు రావడం ఆహ్వానించ తగిన విషయమే అన్నారు. న్యాయవ్యవస్థ, పత్రిక రంగం సహకారంతో నియోజకవర్గంలో రహదారులు అభివృద్ధి చెందితే ముందుగా తాను సంతోషిస్తానని తెలిపారు.

## సీఎం దృష్టికి అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి పనులపై చర్చించిన ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి ,జూలై 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబుతో చర్చించిన ఎంపీ రమేష్ . సోమవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎంపీ సీఎం రమేష్ కలిసి జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించాలని అంటూ ఆయన దృష్టికి నీటిలో ప్రధానమైనవి అనకాపల్లి జిల్లాలో కీలక రోడ్లు, అప్రోచ్ రోడ్లు, వంతెనల నిర్మాణం, అనకాపల్లి-చోడవరం రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరిన ఎంపీ ,వడ్డాదిలోని పెద్దేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మించాలని కోరారు. నర్సీపట్నం-రేవుపోలవరం దారిలో వరాహ నదిపై వంతెన నిర్మించాలని అంటూ హైలెవల్ వంతెనలపై నివేదికను సీఎంకు అందించారు. జిల్లా సమస్యలను సీఎం దృష్టికి తీసుకువచ్చిన ఎంపీ సీఎం రమేష్ ను పలువురు అభినందించారు.

## మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతం చేయండి



**కొత్తూరు, జులై 7, మేజర్‌న్యూస్:** ఈ నెల పదవ తేదిన జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేయాలని మండల విద్యాశాఖధి కారి శ్రీనివాసరావు అన్నారు. యంపిడిఓ నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ , ప్రభుత్వం మరియు ప్రైవేట్ పాఠశాలల తల్లిదండ్రులు, విద్యార్థులు భాగస్వామ్యం కావాలాన్నారు. ఇందుకు అవసరమైన నిర్వహణ, విధివిధానాలు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండలంలో గల 89 ప్రభుత్వ , మరియు తొమ్మిది ప్రైవేట్ పాఠశాల లు ఉన్నాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు తల్లిదండ్రులు కూడ భాగస్వామ్యం కాసవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ దొర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో కుళ్ళిన గుడ్లు

### ఏ కమిషన్ల మత్తులో అధికారులు

### ఏ గుడ్లు తినకుండా పారా వేస్తున్న బాలింతలు, గర్భిణీలు





**సంతబొమ్మాళి, జూలై 7, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ ఓ అంగన్వాడీ కేంద్రంలో కుళ్ళిన నాసిరకం గుడ్లను సరఫరా చేస్తున్నారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటుండగా సదర్ కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు తీసుకోవడం పై విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్టర్ ఇచ్చే మమ్ములకు ఆశపడి జిల్లా అధికారులు ఈ విషయంపై స్పందించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తోంది. గుడ్లు పాలు తో పాటు పోషకాలు ఉన్న ఆహారాన్ని ఇస్తోంది. అయితే గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ మాత్రం నాణ్యమైన గుడ్లు సరఫరా చేయకుండా చేతివాటాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. నౌపడలో ఓ అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులు బొంగు నీలవేణి, కొంగ కమల లకు కుళ్ళిన గుడ్లను పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు పొందిన గుడ్లను ఉడకబెట్టగా దుర్వాసన రావడంతో వాటిని పారవేశారు. మిగతా గుడ్లను కొట్టి చూడగా కుళ్ళిన గుడ్లు కావడంతో ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇలా తక్కువ పరిమాణం ఉన్న కుళ్ళిన గుడ్లను పంపిణీ చేయడంపై విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్టర్లు నాణ్యమైన గుడ్లకు బదులుగా నాసిరకం కుళ్ళిన సైజు తక్కువ ఉన్న గుడ్లను పంపిణీ చేస్తూ ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. జిల్లా అధికారులు గుడ్ల కాంట్రాక్టర్ ఇచ్చే ముడుపులకు ఆశపడి కుళ్ళిన తక్కువ పరిమాణం ఉన్న గుడ్లు సరఫరా చేస్తున్న పట్టించుకోవడంలేదని విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. గుడ్లు నాసిరకంగా ఉన్న అధికారుల భయంతో అంగన్వాడీ టీచర్లు ఏమీ అనకుండా తీసుకుంటున్నారని సమాచారం. ఇంత జరుగుతున్నా సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని లబ్ధిదారులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని అంగనవాడి కేంద్రాలకు నాణ్యమైన గుడ్లు అందించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 వినతులు



**పలాస, జూలై 7, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 వినతులు అందాయని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ )కార్యక్రమం లో ఆస్థి పన్ను పేరు మార్పు, డెత్ సర్టిఫికెట్లు, వితంతు పెన్షన్లు వంటి పలు సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు అందినట్లు కమిషనర్ తెలిపారు. అందులో బర్త్ సర్టిఫికెట్ల కొరకు -3, డెత్ సర్టిఫికెట్లు కొరకు-04, పెన్షన్ లు కొరకు-3, ఆస్థి పన్ను పేరు మార్పు కొరకు-3 దరఖాస్తు అందాయని,ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

## పనికి రాకుండానే మస్టర్లు నమోదు

### -ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ చేతివాటం



**సంతబొమ్మాలి, జూలై 7, మేజర్‌న్యూస్:** వడ్డించేవాడు మనవాడు అయితే చాలు కడబంతిలో ఉన్న పరవాలేదు అన్న సామెతల తయారైంది మండలంలోని కాపుగోదాయవలస గ్రామంలోని ఉపాధి హామీ పనులు తీరు. ఉపాధి హామీ పనులు పారదర్శకంగా జరగడానికి ప్రభుత్వాలు సాంకేతికంగా ఎన్ని మార్పులు చేసిన వాటిలో లసుగులను కనిపెట్టి అనుకూలంగా మార్చుకొని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంగ. ధనుంజయ ఇష్టానుసారం మస్టర్లను నమోదు చేసి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మండలంలోని కాపుగోదాయవలస గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో పనికిరాకుండా కొందరి పేర్లను మస్టర్లలో నమోదు చేసి డబ్బులను దోచుకుంటున్నారు. గ్రామానికి చెందిన కుత్తమ శివప్రసాద్ (జాబ్ కార్డ్ నెంబర్ 010220) ఒక్కరోజు కూడా ఉపాధి పనికి వెళ్లకుండా 36 రోజులు పాటు మస్టర్ ను నమోదు చేసి తొమ్మిది వేల రూపాయలు పైచిలుకు అకౌంట్లో జమయ్యాయి. సైనా. భీష్మరావు, అతని భార్య ఈశ్వరమ్మ (జాబ్ కార్డ్ నెంబర్010153) పేరున కలిపి సుమారు 72 రోజులు మస్టర్లు నమోదు చేసి సుమారు18 వేల రూపాయలు వారి అకౌంట్లో జమయ్యాయి. దున్న చంద్రయ్య అతని భార్య నరసమ్మ (010122) పేరున 42 రోజులు మస్టర్లో నమోదు చేసి సుమారు 24 వేల రూపాయలు వారి అకౌంట్లో జమయ్యాయి. వాడరేవు తారకేశ్వరరావు (జాబ్ కార్డ్ నెంబర్ 10313), కారాడ ప్రభ (జాబ్ కార్డ్ నెంబర్ 010262) పేరున మస్టర్లో నమోదు చేసి వారి అకౌంట్లో డబ్బులు జమయ్యాయి. సైనా ఉమాదేవి (జాబ్ కార్డ్ నెంబర్ 010174) సుమారు 70 సంవత్సరాల వృద్ధురాలు, కిడ్నీ పేషెంట్. ఈమె పేరును కూడా 36 రోజులు మస్టర్లలో నమోదుచేసి తొమ్మిది వేలు పైచిలుకు ఎకౌంట్లో జమయ్యాయి. ఇలా పనికి రాని వాళ్ళ పేర్లు,వలస వెళ్లిన, విదేశాల్లో ఉన్న వాళ్ల పేర్లు కూడా మాస్టర్ లను నమోదు చేస్తున్నారని ఉపాధి వేతన దారులు అంటున్నారు. వీరందరూ చింతల ట్యాంక్ వర్క్ ఐడి (0201029013/FR/9999003171674), చింతలచెరువు వర్క్ ఐడి (9999005196587), జగన్నాథ సాగరం వర్క్ ఐడి (9999005196585), యర్రా ట్యాంక్ వర్క్ ఐడి (9999005196581) చెరువుల్లో వివిధ వారాలు పనిచేసినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ అంగ ధనుంజయ నమోదు చేశారు. పనిచేసిన వేతన దారుల అకౌంట్లోకి వెళ్లవలసిన ఉపాధి డబ్బులు తమ జేబుల్లోకి వెళ్లడంపై ఉపాధి వేతనదారులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చైన్ స్నాచర్స్ అరెస్ట్



**మెలియాపుట్టి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఒడిశాకు చెందిన బాలకృష్ణ సాహూ, సుజిత్ కుమార్ పాడి అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారివద్ద నుంచి సుమారు రెండున్నర తులాల బంగారం తో పాటు ఒక ద్విచక్ర వాహనం వారి వద్ద నుండి స్వాధీన పరుచుకున్నట్టు పాతపట్నం సీఐ రామారావు తెలిపారు. సోమవారం మెళియాపుట్టి పోలీసు స్టేషన్ లో సీఐ రామారావు ,ఎస్ఐ .రమేష్ బాబు మీడియాతో మాట్లాడారు. మెలియాపుట్టి మండలంలోని శేఖరాపురం గ్రామానికి చెందిన నక్క శకుంతల అనే మహిళ జూన్ 29 న పొలం పనులు ముగించుకుని ఇంటికి భోజనానికి వెళుతున్న క్రమంలో వెనుక నుంచి ద్వీచక్రవాహనం పై వచ్చిన ఇద్దరు అగంతకులు సుమారు తులం విలువ గల బంగారపు పుస్తెలు తాడును తెంపుకోని పరారైనట్లు ఫిర్యాదు చేశారు.అలాగే గత ఏడాది మండల సరిహద్దు ప్రాంతంలో గల జగన్నాథపురం గ్రామానికి చెందిన వటికుల్ల రాజేశ్వరి అనే బాధిత మహిళ మెడలో సుమారు తులమున్నర బంగారం పుస్తెలతాడు తెంచుకెళ్ళారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్ఐ రమేష్ బాబు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదముగా వీరిద్దరిని జోడూరు వద్ద పట్టుకున్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. వారితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పశు గ్రాసాలుతో ఎన్నో ప్రయోజనాలు

### ఈనెల 7 నుంచి 14 వరకు పశుగ్రాస వారోత్సవాలు



**కోటబొమ్మాళి, జూలై 7, మేజర్‌న్యూస్:** పశుగ్రాసాలు పెంపకంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని టెక్కలి పశుసంవర్ధక శాఖ ఏడీ సీహెచ్ నర్సింహులు, కోటబొమ్మాళి పశువైద్యసహాయ సంచాలకులు డాక్టర్ ఎం. లోకనాథంలు అన్నారు. ఈనెల 7 నుంచి 14 వరకు జరిగే పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని రేగులపాడులో అవగాహన సదస్సును పశువైద్య అధికారి డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్‌తో కలిసి ఏర్పాటు చేశారు. అనంతరం లక్ష్మి నారాయణపురంలో గల పశుగ్రాస క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు పుష్యకరమైన పశుగ్రాసం అందించినట్లయితే. అధిక ష్ఠాలు దిగుబడితో పాటు స్వచ్ఛమైన వెన్న లభిస్తుందని, పాల ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని, పశు వులు త్వరగా ఎదకు వచ్చి చూడి కలుగుతుందని, పశువులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ ద్వారా బహువార్షిక పశుగ్రాసాలు సాగును ప్రోత్సహించేందుకు సాగు ఖర్చులు ఇవ్వనుందని, అలాగే 2025 26 సంవత్సరం గాను పాడి రైతులకు బహువార్చిక పశు గ్రాసాలు సాగుకు సాగు ఖర్చులకు ఆసరా కల్పిస్తుందని, ప్రతి రైతు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు రైతులు దగ్గరలోని రైతు సేవ కేంద్రంలో గాని, పశువైద్యాధికారిని గాని లేదా ఉపాధి హామీ పథక సిబ్బందిని గాని సంప్రదించాలని డాక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పట్ట సింహాచలం, వెటర్నరీ సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.